నీట్ ఫలితాల్లో రాణించిన దేదీప్య సాయి

పలువురి అభినందన

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నీట్ పరీక్షా ఫలితాల్లో నూజివీడు విద్యార్థిని కుప్పాల దేదీప్య సాయి ప్రతిభ కనపరిచి అందరి ప్రశంసలు అందుకుంది. జాతీయస్థాయిలో శుక్రవారం విడుదలైన నీట్ ఫలితాల్లో దేదీప్య 460 మార్కులు (95.1 శాతం) సాధించి ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 36,626 ర్యాంక్ సాధించింది. విద్యావేత్తలు కుప్పాల శంకరరావు, రాధికలు విద్యార్థిని దేదీప్యకు అభినందనలు తెలిపారు. మొట్టమొదటిసారి నూజివీడు శ్రీ శారద జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థినికి నీట్ ర్యాంక్ లభించడం విశేషం.

దేదీప్యసాయి

బదిలీల్లో సిఫార్సుల రచ్చ..!

- సచివాలయ ఉద్యోగుల బదిలీల వ్యవహారం వివాదాస్పదం
- అధికార పార్టీ గ్రామాధ్యక్షుని ఆమోద ముద్ర కావాలని నిబంధన
- ఆ తర్వాతే ఎంఎల్ఎ సిఫార్సు లేఖ ఇస్తామని హుకుం
- ఎంఎల్ఎ కార్యాలయాలకు క్యూ కడుతున్న సచివాలయ ఉద్యోగులు
- ఉమ్మడి జిల్లాలో వెయ్యికిపైగా గ్రామ, వార్డు సచివాలయాలు, 8 వేలకు పైగా ఉద్యోగులు
- కోరుకున్న స్థానం కావాలంటే గ్రామ నేతలకు ముడుపులు!
- ఉద్యోగుల రేషనలైజేషన్, బదిలీలు ఒకేసారి పెట్టడంపై తీవ్ర అభ్యంతరం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల వ్యవహారం రచ్చరచ్చగా మారుతోంది. బదిలీల ప్రక్రియను నిబంధనల ప్రకారం జరపకుండా రాజకీయ నాయకుల కనుసన్నల్లో జరిగే పరిస్థితి తీసుకొచ్చారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ, మండలస్థాయి నాయకుల ఆమోద ముద్రతోపాటు ఎంఎల్ఎ సిఫార్సు లేఖ ఉంటేనే కోరుకున్న స్థానం వస్తుందని చెబుతున్నారు. దీంతో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులంతా తాము కోరుకుంటున్న గ్రామంలోని నాయకులు, ఎంఎల్ఎల కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. సచివాలయ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ నెలాఖరుకు బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఐదేళ్ల కాలం పూర్తి చేసుకున్న ప్రతి ఉద్యోగికీ బదిలీ తప్పనిసరిగా చేసింది. 2019 అక్టోబర్ రెండో తేదీన సచివాలయాల వ్యవస్థ ప్రారంభమైంది. దీంతో సచివాలయ ఉద్యోగులంతా దాదాపుగా ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నారు. దీంతో బదిలీ తప్పనిసరి అని తెలియడంతో కోరుకున్న స్థానాల కోసం ఉద్యోగులు పరుగులు తీస్తున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 1100కుపైగా గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 8,600 మంది వరకూ ఉద్యోగులు పని చేస్తున్నారు. ప్రతి సచివాలయంలోనూ ఎనిమిది నుంచి 11 మంది వరకూ ఉద్యోగులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సచివాలయ ఉద్యోగుల బదిలీల వ్యవహారం పూర్తిగా రాజకీయ నేతల కన్నుసన్నల్లో పెట్టేసిన పరిస్థితి ఉంది. సచివాలయ ఉద్యోగుల బదిలీలను మాన్యువల్ పద్ధతిలో చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో కోరుకున్న స్థానం కావాలంటే సంబంధిత గ్రామంలోని అధికార పార్టీ నాయకుడిని, మండల స్థాయి నాయకుడి అంగీకారం తప్పనిసరి అని, వారి అంగీకార లేఖతో వచ్చిన ఉద్యోగులకే ఎంఎల్ఎ సిఫార్సుల లేఖలు ఇస్తారని హుకుం జారీ చేసిన పరిస్థితి కన్పిస్తోంది. బదిలీల్లో ఎంఎల్ఎలు, మంత్రులు సిఫార్సు లేఖలు ఇవ్వడమే ఇప్పటి వరకూ అంతా చూశారు. ఇప్పుడు గ్రామ, మండలస్థాయి అధికార పార్టీ నాయకుల అంగీకార లేఖ కావాలంటూ చెప్పడంతో కూటమి ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారం పెద్దఎత్తున అవినీతికి దారితీసేలా తయారైనట్లు చర్చ సాగుతోంది. బదిలీలకు సంబంధించి ఉత్తర్వులు వెలువడడంతో ఇప్పటికే సచివాలయ ఉద్యోగుంతా ఎంఎల్ఎ కార్యాలయాలకు చేరుకుని సిఫార్సు లేఖల కోసం నానాతంటాలు పడుతున్నారు. గ్రామ, మండలస్థాయి నాయకులను కలిసి అంగీకారం తీసుకున్న తర్వాత ఎంఎల్ఎ కార్యాలయానికి రావాలని చెప్పి తిరిగి పంపించేస్తున్నారు.

ఇదే అదునుగా ముడుపుల వసూళ్లు!

బదిలీల్లో కోరుకున్న స్థానం కోసం సచివాలయ ఉద్యోగులు గ్రామ, మండలస్థాయి నాయకుల వద్దకు క్యూ కడుతున్నారు. గ్రామంలోని సచివాలయానికి బదిలీపై వచ్చేలా అంగీకారం తెలపాలని ఉద్యోగులు కోరుతున్నారు. దీంతో గ్రామ, మండల నాయకులు సవాలక్ష ఆంక్షలు పెడుతున్నట్లు చర్చ నడుస్తోంది. ఇక్కడికి వచ్చిన తర్వాత తాము చెప్పినట్లు నడుచుకోవాలని, తాము ఏం చెప్పినా చేయాలని చెబుతున్నట్లు తెలుస్తోంది. కొంతమంది గ్రామాల్లోని నాయకులు కోరుకున్న స్థానం కావాలంటే తమకు ఎంతోకొంత సొమ్ము సమర్పించుకోవాలని కోరుతున్నారని ప్రచారం సాగుతోంది. దూర ప్రాంతం వస్తే ఏళ్ల తరబడి ఇబ్బందులు పడాలనే భయంతో నాయకులు చెప్పినట్లు చేయడానికి ఉద్యోగులు తలాడిస్తున్నట్లు తెలుస్తోంది. అవినీతికి ఆస్కారం ఇచ్చేలా సచివాలయ ఉద్యోగుల బదిలీలను తయారు చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నాయకులు చెప్పినట్లు భవిష్యత్తులో పని చేస్తే ప్రభుత్వాలు మారితే తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి రానుందనే ఆందోళన సైతం ఉద్యోగులను వెంటాడుతోంది. బదిలీల్లో అంధులు, మానసిక వికలాంగులైన తల్లిదండ్రులు, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్ల పైగా పనిచేసేవారు, భార్యభర్తలిద్దరూ ఉద్యోగులైతే వీలైనంత వరకూ సమీప ప్రాంతాల్లోనే వారిని నియమించాలంటూ ఉన్న నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కేసేలా బదిలీల వ్యవహారం సాగుతుండటం తీవ్ర చర్చకు దారితీసింది. దీంతో సచివాలయ ఉద్యోగుల బదిలీల వ్యవహారం రచ్చరచ్చగా మారుతోంది.

రేషన్‌లైజేషన్, బదిలీలు ఒకేసారి చేపట్టడంపై అభ్యంతరం

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ, వార్డు సచివాలయాలను హేతుబద్ధీకరించాలని నిర్ణయించింది. ప్రతి సచివాయంలోనూ ఎనిమిది నుంచి 11 మందిగా ఉన్న ఉద్యోగుల సంఖ్యను ఆరు నుంచి ఎనిమిదికి కుదించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా ఉద్యోగుల రేషనైలెజేషన్ ప్రక్రియ పూర్తి చేసి మిగులు ఉద్యోగులను తేల్చాల్సి ఉంది. తర్వాత సీనియార్టీ వంటివి పరిగణనలోకి తీసుకుని బదిలీల ప్రక్రియ చేపట్టాలి. రేషన్‌లైజేషన్, బదిలీల ప్రక్రియ ఒకేసారి నిర్వహించడంతో నష్టం జరిగే అవకాశం ఉందని సచివాలయ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వంతెనపై రాకపోకలు నిలిపివేసి అడ్డుగా రాళ్లు వేయిస్తున్న సిబ్బంది

వంతెనపై రాకపోకలు నియంత్రిస్తున్న పోలీసులు

కుంగుతున్న వంతెనలు.. పట్టని పాలకులు..!

- నాడు కుంగిన గుండుగొలను వంతెన శ్లాబ్..
- నేడు నారాయణపురం వంతెన
- తృటిలో తప్పిన పెనుముప్పు
- గణపవరం-చేబ్రోలు మధ్య రాకపోకలకు అంతరాయం

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఏలూరు ప్రధాన కాల్వపై నారాయణపురంలో బ్రిటీష్ పాలకుల కాలంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరి తాజాగా శ్లాబ్ కుంగడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. 1932లో ఈ వంతెన నిర్మాణం చేపట్టగా, 1932లో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఆనాటి నుంచి వినియోగంలో ఉన్న వంతెన పిల్లర్ ఒకటి కుంగింది. అలాగే శ్లాబ్ ఊచలు బయటకు వచ్చి పెచ్చులూడటాన్ని పన్నెండేళ్ల క్రితమే గుర్తించారు. ఈ వంతెనను తొలగించి కొత్త వంతెన నిర్మించేందుకు ఆనాటి ఎంఎల్ఎలు వట్టి వసంతకుమార్, గన్ని వీరాంజనేయులు ప్రయత్నించినా సాకారం కాలేదు. పుప్పాల వాసుబాబు హయాంలో రూ.8.50 కోట్లు నిధులు మంజూరైనా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుత ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు ఈ వంతెన నిర్మాణానికి పరిపాలనాపరమైన అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ తరుణంలో శ్లాబుకు అడుగున సుమారు మీటరున్నర వ్యాసార్థంలో రంధ్రం పడింది. దీంతో ఆదివారం తెల్లవారుజామున వంతెనపై భాగంలోని రోడ్డు కుంగిపోయింది. దానిపై లోడు వాహనం వెళ్తే శ్లాబ్ కూలి కాల్వలో పడిపోయే ప్రమాదాన్ని స్థానికులు తెల్లవారుజామున గుర్తించి అధికారులను అప్రమత్తం చేయడంతో పెనుప్రమాదం తప్పింది.

నారాయణపురం పుంత రోడ్డువైపు వాహనాల మళ్లింపు

కొల్లేరు, ఆక్వా ఎగుమతులకు ఇదే ముఖద్వారం

216వ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఈ వంతెన ఉన్న నారాయణపురం-ఉండి మార్గాన్ని స్టేట్‌హైవేగా పిలుస్తారు. తెలంగాణ రాష్ట్రం సత్తుపల్లి, అశ్వారావుపేట నుంచి, జంగారెడ్డిగూడెం, ద్వారకాతిరుమల నుంచి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వెళ్లే ఆర్‌టిసి బస్సులు ఇదే వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. భీమవరం తదితర ప్రాంతాల నుంచి ఆక్వా ఉత్పత్తులను ఈశాన్య రాష్ట్రాలైన మిజోరాం, అస్సాంతోపాటు బీహారు, పశ్చిమబెంగాల్, ముంబై తదితర సుదూర ప్రాంతాలకు చేపలు, రొయ్యల రవాణా వాహనాలకు ఈ వంతెన చాలా కీలకం. నిత్యం ఈ వంతెన మీదుగా దాదాపు రోజుకు రెండు వేల నుంచి మూడు వేలకుపైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అలాంటి ఈ వంతెన మూసేయడం వల్ల విద్య, వైద్యం కోసం వెళ్లేవారితోపాటు ఆక్వా, పరిశ్రమల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 91 ఏళ్ల నాడు నిర్మించిన వంతెనపై సామర్థ్యానికి మించి దాదాపు 40 నుంచి 50 టన్నుల భారీ వాహనాలు రాకపోకలు సాగించడం వల్లే వంతెన ఈ దుస్థితికి చేరిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హైదరాబాదు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కనెక్టివిటీకి నారాయణపురం వంతెనే కీలకం

ఏపి, తెలంగాణను కలుపుతూ కేంద్రం నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే (365 బిబి) త్వరలోనే ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. ఆగస్టు 15 నాటికి ప్రారంభిస్తారని అంచనా. గుర్వాయిగూడెం వద్ద ఈ హైవేకు కనెక్టివిటీ ఇవ్వనున్నారు. ఈ క్రమంలో భీమవరం నుంచి నారాయణపురం మీదుగా చేబ్రోలు-జంగారెడ్డిగూడెం ఆర్అండ్‌బి రోడ్డును రెండు వరుసలుగా మార్చితే హైదరాబాదు వెళ్లేందుకు దూరాభారం తగ్గటమే కాకుండా ప్రయాణ సమయం తగ్గనుంది. అలాంటి ఎంతో ప్రాధాన్యత కలిగిన నారాయణపురం వంతెన మూత పడటంతో జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాత్కాలికంగానైనా బెయిలీ బ్రిడ్జి ఏర్పాటు చేస్తారో, లేదో వేచిచూడాలి.

ట్రాఫిక్ మళ్లింపు

ద్విచక్ర వాహనాలు తప్ప భీమవరం వైపు వెళ్లాల్సిన వాహనాలను తాడేపల్లిగూడెం-గణపవరం-ఉండి మీదుగా భీమవరం వెళ్లేలా రూట్‌మ్యాప్ రూపొందించారు. భీమవరం నుంచి నారాయణపురం వచ్చే వాహనాలను సైతం ఇదే రూట్‌లో రాకపోకలు సాగించనున్నాయి. స్థానికులు మాత్రం చేబ్రోలు పోలీసు స్టేషన్-కాలువ గట్టు రోడ్డును, మరో మార్గం చేబ్రోలు-తల్లాపురం తారు రోడ్డు నుంచి మొండిదారి పుంత మీదుగా నారాయణపురం లయన్స్ క్లబ్ వద్దకు వెళ్లేలా మళ్లించారు. మూడో మార్గం స్థానిక రాజుల కాలనీ రోడ్డు నుంచి ఉంగుటూరు తహశీల్దారు కార్యాలయం వరకూ ఉన్న రోడ్డు మీదుగా తేలికపాటి వాహనాలు వెళ్లేందుకు అనుమతిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వంతెనపై రాకపోకలను ఆపేసిన పోలీసులు

నిడమర్రు సిఐ ఎంవి.సుభాష్ పర్యవేక్షణలో చేబ్రోలు, గణపవరం, నిడమర్రు ఎస్ఐలు సూర్యభగవాన్, మణికుమార్, శ్రీను ఆధ్వర్యంలో వాహన దారులు, పౌరులు నారాయణపురం వంతెనపై రాకపోకలు సాగించకుండా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఉంచి రెడ్ రిబ్బన్లు కట్టించారు. ద్విచక్రవాహనాలు మాత్రమే వెళ్లేలా వంతెనకు ఇరువైపులా మట్టితో అడ్డు వేయించారు.

ప్రత్యామ్నాయ మూడు మార్గాలు అధ్వానమే

అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించిన ప్రత్యామ్నాయ మూడు మార్గాలు కంకర, మట్టి రోడ్లే. గోతుల దారిలో వాహనదారులకు ఇబ్బందులు తప్పేలా లేవు. తల్లాపురం నుంచి నారాయణపురం దండు దారి పుంతను రూ.85 లక్షలతో బిటి రోడ్డుగా అభివృద్ధికి నిధులు మంజూరైనా పనులు జరగలేదు. అలాగే రాజులకాలనీ నుంచి ఉంగుటూరు తహశీల్దారు కార్యాలయం వరకు పుంత రోడ్డుకు రూ.80 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి నిధులొచ్చాయి. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.

వంతెన నిర్మాణానికి కృషి చేస్తున్నా

పత్సమట్ల ధర్మరాజు, ఉంగుటూరు ఎంఎల్ఎ

అన్ని రంగాల వారికి అత్యంత ప్రాధాన్యత, అనుకూలమైన నారాయణపురం వంతెన శిథిలావస్థకు చేరడం బాధకరమే. రూ.8.75 కోట్ల నిధులతో పాత వంతెనను తొలగించి నాలుగు వరుసల వంతెన నిర్మాణానికి దాదాపు అనుమతులు పూర్తయినట్లే. అయితే ఫైనాన్స్ శాఖ వద్ద ఫైల్ ఉంది. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రుల దృష్టికి ప్రస్తుత వంతెన దుస్థితి తీసుకెళ్లి వెంటనే పరిపాలనాపరమైన అనుమతులు వచ్చేలా కృషి చేస్తా. అంతవరకూ పోలీసు స్టేషన్-కాలువగట్లు, తల్లాపురం- నారాయణపురం దండుదారి పుంత రోడ్డు, రాజుల కాలనీ నుంచి ఉంగుటూరు ఎస్‌సి బాలికల హాస్టల్ రోడ్డు వరకూ వాహనాల రాకపోకలను వన్‌వే మార్గంలో వెళ్లేలా పోలీసుల సాయంతో చర్యలు తీసుకున్నాం.

నాలుగు వరుసల వంతెన నిర్మిస్తాం

పి.భాస్కరరావు, ఆర్‌అండ్‌బి ఎఇ

నారాయణపురం వంతెన పూర్తిగా శిథిలమైంది. 2013లో సాయిల్ టెస్టులు చేయించాం. నాలుగు వరుసల వంతెన నిర్మాణానికి రూ.8.50 కోట్లతో గతంలో అంచనాలు వేశాం. ప్రస్తుతం మెటీరియల్ ధరల ప్రకారం నిర్మాణం వ్యయం పెరిగే అవకాశం ఉంది. త్వరలో అనుమతులు రాగానే పాత బ్రిడ్జిని తొలగించి కొత్తది నిర్మిస్తాం.

రేపు, ఎల్లుండి కొల్లేరులో సిఇసి పర్యటన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఈ నెల 17, 18 తేదీల్లో కొల్లేరు ప్రాంతంలో సిఇసి (కేంద్ర సాధికారిత కమిటీ) పర్యటించనున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి బి.విజయ తెలిపారు. సాధికారిత కమిటీ పర్యటనకు సంబంధించిన రూట్‌మ్యాప్ ఇంకా ఖరారు కాలేదని, సోమవారం సాయంత్రానికి స్పష్టత రానుందని చెప్పారు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలని, గతంలో ధ్వంసం చేసిన జిరాయితీ, డి.ఫారం పట్టా భూములను రైతులకు ఇవ్వాలంటూ ఎప్పటి నుంచో కొల్లేరు ప్రజలు పోరాడుతున్నారు. పర్యావరణాన్ని కాపాడుతూనే కొల్లేరు ప్రాంతంలోని 120 గ్రామాల ప్రజల గురించి మానవతా దృక్పథంతో ఆలోచించాలని జనం కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికే సిఎం, డిప్యూటీ సిఎం ఆధ్వర్యంలో రెండుసార్లు కొల్లేరు సమస్యపై సమావేశాలు సైతం జరిగాయి. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, కొల్లేరు ప్రాంత ఎంఎల్ఎలు సైతం కొల్లేరు ప్రజలకు న్యాయం చేయాలని చెబుతున్నారు. దీనిపై సుప్రీంకోర్టులో పిల్ సైతం వేశారు. ఈ క్రమంలో కొల్లేరుపై అధ్యయనం చేసేందుకు కేంద్ర సాధికారిత కమిటీ మంగళ, బుధవారాల్లో కొల్లేరులో పర్యటించనుంది. దీంతో కొల్లేరు సమస్యపై కమిటీకి పూర్తిస్థాయిలో వివరించేందుకు ప్రభుత్వ యంత్రాంగంతోపాటు అక్కడి ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు సిద్ధమవుతున్నారు.

కొల్లేరుకు శాశ్వత పరిష్కారం చూపాలి

అక్కడి ప్రజల జీవనాన్ని కాపాడాలి

సిఇసికి సిపిఎం విజ్ఞప్తి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కొల్లేరుకు శాశ్వత పరిష్కారం చూపాలని, కొల్లేరులో పక్షులు, పర్యావరణాన్ని మాత్రమే కాకుండా అక్కడి ప్రజల జీవితాలను, జీవనాన్ని కాపాడాలని ఈ నెల 17, 18 తేదీల్లో పర్యటించే సెంట్రల్ ఎన్విరాన్మెంట్ కమిటీని సిపిఎం జిల్లా కమిటీ ఈ సందర్భంగా కోరింది. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొల్లేరును నమ్ముకుని వందలాది సంవత్సరాల నుంచి జీవిస్తున్న సుమారు మూడు లక్షల మందికి పైగా ఉన్న ప్రజల జీవనం నేడు ప్రశ్నార్థకంగా మారిందని, వారి జీవితాలు రోడ్డున పడ్డాయని పేర్కొన్నారు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించడం, ఎకో సెన్సిటివ్ జోన్ నుంచి మినహాయించడం, వారికి ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా మాత్రమే వారి జీవితాలను నిలబెట్టగలమని తెలిపారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిరాయితీ డి పట్టాల భూములను రైతులకు కేటాయించాలని, పక్షులకు పర్యావరణానికి రక్షణ కల్పిస్తూనే వందల ఏళ్లగా జీవిస్తున్న అక్కడి ప్రజలకు మానవీయ కోణంలో జీవనోపాధి అవకాశాలు కల్పించాలని, అటవీ నిబంధనలు సడలించి తాగునీరు, రోడ్లు, శ్మశాన వాటికలు అభివృద్ధి చేయాలని, ఇతర మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. కాలుష్యం తక్కువ ఉన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా వారికి ఉపాధిని కల్పించవచ్చని, తద్వారా వలసలను నివారించవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొల్లేరుకు శాశ్వత పరిష్కారం తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, అందుకు కమిటీలు సహకరించాలని పేర్కొన్నారు. కొల్లేరుకు వలస వస్తున్న పక్షులను రక్షించడం ఎంత ముఖ్యమో వందల సంవత్సరాలుగా జీవిస్తున్న ప్రజలు వలసలు పోకుండా వారిని కాపాడడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ప్రజల సమస్యలు జీవన భద్రతపై నిర్ణయం తీసుకునేలా కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఆ నివేదికను కోర్టు ముందు ఉంచి ప్రజల జీవన భద్రతకు తగు తీర్పు వచ్చేలా కమిటీ చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు.

గిరిజనుల అభివృద్ధికే 'జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్'

నేటి నుంచి 30వ తేదీ వరకు గ్రామసభలు

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

జూమ్ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్

జిల్లాలో దార్తి ఆభజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ పథకం గిరిజనుల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఆదివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా దార్తి ఆభజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్-2025 పథకం అమలుపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను అర్హులైన ప్రతి గిరిజనుడూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పథకాల ఫలాలు వారు పొందేలా, ఆయా కార్యక్రమాలపై, రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులపై గిరిజనులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 16వ తేదీ నుండి 30వ తేదీ తేదీ వరకు అన్ని గిరిజన గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పిఎం కిసాన్, వృద్ధాప్య, వితంతు పెన్షన్లు, జన్‌ధన్ ఖాతాల ప్రారంభం, గిరిజనులకు గృహాలు, గిరిజన ప్రాంతాల్లో అవసరమైన రోడ్లు, తాగునీరు, తదితర సౌకర్యాల కల్పన సక్రమంగా అమలయ్యేలా సంబంధిత తహశీల్దార్లు, ఎంపిడిఒలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఐటిడిఎ పిఒ రాములు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాస్

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు, పేదలు

ప్రజాశక్తి - మండవల్లి

విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండవల్లిలో ఆదివారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.16 వేల కోట్ల అదనపు విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని గతంలో లోకేష్ చెప్పారని, నేడు మంత్రి అయ్యాక వాటిని బిగించాలని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలతో పేద, మధ్య తరగతి, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను, అదానితో విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ప్రయివేటీకరణ చర్యలు ఆపాలని కోరారు.

పేదల ఇళ్ల స్థలాల్లో పోలీస్ స్టేషన్ నిర్మాణమా

మండవల్లి శివారు తరుగుమూల ఇందిరమ్మ కాలనీ పేదల స్థలాల్లో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి స్థలం కేటాయించి పూడిక పనులు చేపట్టడం దారుణమని విమర్శించారు. ఇళ్లు నిర్మించాలని గత 20 సంవత్సరాలుగా పేదలు కోరుతుంటే పట్టించుకోకుండా పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులను అడ్డుకునేందుకు పేదలు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. సుజాత, పద్మ, బుజ్జమ్మ, లక్ష్మి, రామారావు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు

జీతాల చెల్లింపులో అన్యాయాన్ని సరిచేయాలి

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీతాల చెల్లింపులో జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సరిచేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు 12 వేల మంది రాష్ట్రవ్యాప్తంగా జీతాల వ్యత్యాసాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని పలువురు వక్తలు అన్నారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద సిఐటియు జిల్లా కార్యాలయంలో ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టబోయే సమ్మెకు మద్దతుగా రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం జీతాల్లో తేడాలను సరి చేయలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇంజినీరింగ్ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని, జీతాల్లో వ్యత్యాసాలను సరిచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టబోయే రాష్ట్రవ్యాప్త సమ్మెకు సిఐటియు అనుబంధ సంఘాలన్నీ మద్దతుగా పాల్గొంటాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అప్పలరాజు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీతాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని, గత ఆరు సంవత్సరాలుగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వ జిఒల ప్రకారం జీతాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇంజినీరింగ్ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని సరి చేయాలని కోరారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీతాల్లో వ్యత్యాసం వల్ల ఒక్కో కార్మికుడు సగటున గత ఆరు సంవత్సరాల్లో రూ.4.5 లక్షలకుపైగా నష్టపోయారని, రాష్ట్రవ్యాప్తంగా 12 వేల మంది మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు గత ఆరు సంవత్సరాల్లో కోట్లాది రూపాయలు నష్టపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన విధంగా ఇంజినీరింగ్ కార్మికులకు జీతాల్లో జరుగుతున్న అన్యాయాన్ని సరి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టబోయే రాష్ట్రవ్యాప్త సమ్మెకు మున్సిపాల్టీల్లోని అన్ని తరగతుల ప్రజానీకం మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వైఎస్.కనకారావు, ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గోపీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అంగుళూరు జాన్‌బాబు, మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగ నాయకులు వినుకొండ రమేష్, కానూరు సత్యనారాయణ, బి.సోమేశ్వరరావు తమ మద్దతు తెలిపారు. సమావేశంలో యుటిఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి జె.బాబూరావు, మెడికల్ రిప్స్ యూనియన్ నగర కార్యదర్శి దుర్గారావు, వాటర్ వర్క్స్ యూనియన్ నాయకులు నారాయణరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 20వ తేదీ తర్వాత చేపట్టబోయే రాష్ట్రవ్యాప్త సమ్మెకు నగర ప్రజానీకం, ఉద్యోగ, కార్మిక సంఘాలు, వ్యాపార, వాణిజ్యవర్గాలు, ప్రజాసంఘాలు పూర్తి మద్దతు తెలియజేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

హామీల అమల్లో కూటమి విఫలం

వైసిపి జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు

పుస్తకం ఆవిష్కరిస్తున్న డిఎన్ఆర్, తదితరులు

ఏలూరు సిటీ :కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని వైసిపి జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు విమర్శించారు. ఏలూరులోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం మొదటి తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుకునే విద్యార్థులు ఆంధ్రప్రదేశ్‌లో 87 లక్షల మంది ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం 67 లక్షల మందికే ఇస్తున్నట్లు ప్రకటించిందని, 20 లక్షల మందిని మోసం చేసిందని చెప్పారు. రైతు భరోసా రూ.20 వేలు ఒకేసారి రైతు ఖాతాలో వేస్తానని హామీ ఇచ్చి, ఇప్పుడు విడతలవారీగా ఇస్తామనడం సరికాదన్నారు. దీపం పథకంలో సిలిండర్‌కు ఒక నెల డబ్బులు పడితే మరొక నెల పడడం లేదని ప్రజలు వాపోతున్నారన్నారు. అనంతరం టిడిపి కూటమి ప్రభుత్వం సంవత్సరం పాలనపై వెన్నుపోటు అనే పుస్తకాన్ని విడుదల చేశారు. వైసిపి ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మామిళ్లపల్లి జయప్రకాష్, చింతలపూడి నియోజక వర్గ ఇన్‌ఛార్జి కంభం విజయరాజు, డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీను పాల్గొన్నారు.

కేశవరావుకు ఇంజినీరింగ్‌లో డాక్టరేట్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

డాక్టరేట్ అందుకున్న శివచెన్నకేశవరావు

నూజివీడు మండల పరిధిలోని పోతురెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎం.శివచెన్నకేశవరావు సివిల్ ఇంజినీరింగ్‌లో సత్యభామ యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి పొందారు. ఈ సందర్భంగా శివ చెన్నకేశవరావు మాట్లాడుతూ తన పాఠశాల విద్యను నూజివీడు సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ హైస్కూల్‌లో పూర్తిచేసి, అనంతరం విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ డిప్లొమాను పూర్తి చేశానని చెప్పారు. అనంతరం జెఎన్‌టియు కాకినాడ పరిధిలోని చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశానన్నారు. తరువాత గన్నవరంలోని ఉషారామా కళాశాల నుంచి ఎంటెక్ పట్టా పొందానన్నారు. అనంతరం డాక్టర్ ఎస్.లక్ష్మి మార్గదర్శకత్వంలో పిహెచ్‌డి పరిశోధన సిమెంట్‌లో పాక్షిక ప్రయత్నంగా వ్యవసాయ పారిశ్రామిక వ్యర్థాలను ఉపయోగించే గ్రీన్ కాంక్రీట్ పరివర్తనపై జరిగిందన్నారు. పరిశోధన సుస్థిర నిర్మాణ సామగ్రి రంగానికి గణనీయంగా దోహదపడిందన్నారు. తన పరిశోధన సమయంలో వ్యవసాయ పారిశ్రామిక వ్యర్థాలు, నానో పార్టికల్‌తో పనిచేయటంలోని సంక్లిష్టతలతో సహా అనేక సవాళ్లు ఎదుర్కొన్నానన్నారు. అయినా సంకల్పం, పట్టుదలతో పిహెచ్‌డిని విజయవంతంగా పూర్తి చేశానన్నారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఉన్నత విద్యను పూర్తి చేశానని తెలిపారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ బడేటి చంటి

ఎన్నికల హామీలు అమలు చేస్తున్నాం

ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిజం చేసి చూపించామని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు 47, 29 డివిజన్‌లకు చెందిన పలువురు విద్యార్థులు ఆయనను ఏలూరులోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఒక్కొక్కరూ ఒక్కో పుష్పాన్ని అందిస్తూ ఎంఎల్ఎ చంటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. దీనిలో భాగంగానే అత్యంత నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కిట్లు అందిస్తూ విద్యార్థులను పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తోందన్నారు. ఇదే క్రమంలో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగానే పిల్లలందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేసిన ఘనతను కూడా కూటమి ప్రభుత్వం సొంతం చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ గోడ లేకుండా ఉన్న పాఠశాల

పాఠశాల చుట్టూ గోడను నిర్మించరూ..!

యనమదల వాసుల వేడుకోలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలోని యనమదల గ్రామంలోని ఎంపిపి ఎలమెంటరీ పాఠశాలకు రెండు వైపులా ఉన్న ప్రహరీ గోడ పడిపోయింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రహరీ గోడ పడిపోయినట్లు స్థానికులు తెలిపారు. రానున్న 2025-26 విద్యా సంవత్సరం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల సంరక్షణ కోసం పడిపోయిన స్థానంలో కొత్తగా రెండు వైపులా ప్రహరీ గోడలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. నూజివీడు - మైలవరం ప్రధాన రహదారిలో పాఠశాల ఉండడంతో ప్రహరీ గోడ లేకపోతే పలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో స్పందించి గ్రామంలోని పాఠశాలకు రెండువైపులా ప్రహరీ గోడను నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

నేరాలు - ఘోరాలు

ఏలూరులో పట్టపగలు చోరీ

60 కాసుల బంగారు ఆభరణాలు అపహరణ

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

తాళం వేసి ఉన్న ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారు నగలు గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారు. ఈ ఘటన ఏలూరు నగరంలోని ఒకటో పట్టణ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏలూరు నగరంలోని తూర్పు వీధి కల్పనా బేకరీ సమీపంలో కామాడ జాబిల్లి అనే వృద్ధురాలు నివాసం ఉంటుంది. ఆమె భర్త చనిపోవడంతో ఒంటరిగా జీవిస్తుంది. ప్రస్తుతం ఆమె బ్రిలియంట్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నారు ఈ క్రమంలో ఆదివారం ఉదయం వ్యక్తిగత పనుల నిమిత్తం ఆమె ఇంటికి తాళాలు వేసి బయటికి వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చి చూసుకునేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో ఉండాల్సిన 60 కాసుల బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయని గుర్తించింది. వెంటనే ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. క్లూస్ టీం నమూనాల సేకరించే పనిలో నిమఘ్నమైంది. 60 కాసుల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు జాబిల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి - టి.నరసాపురం

ప్రభుత్వ నిషేధిత నాటు సారా కలిగి ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చింతలపూడి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ పి.అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... చింతలపూడి స్టేషన్ పరిధిలోని టి.నరసాపురం మండలంలోని జగ్గవరం గ్రామంలో ఎక్సైజ్ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో గ్రామానికి చెందిన బొడ్డపాటి రవి కుమార్ వద్ద నుంచి 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని అతడిని విచారించగా అతనికి కొత్తగూడెం గ్రామానికి చెందిన కత్తి శ్రీను సారా సరఫరా చేసినట్లు గుర్తించారు. కత్తి శ్రీనుపై పరారీ కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్ఐలు అబ్దుల్ ఖలీల్, ఎండి షరీఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

తక్కువ ధరలకే అన్ని రకాల శస్త్రచికిత్సలు

అతి తక్కువ ఓపీ ఫీజుతో వైద్య సేవలు

రాజా ఆసుపత్రి వైద్యులు రాజేష్‌రెడ్డి, సుష్మ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పట్టణంలోని రాజా హాస్పిటల్‌లో తక్కువ ధరలకే అన్ని రకాల ఆపరేషన్లు చేస్తున్నామని డాక్టర్ ఎం.రాజేష్ రెడ్డి, గైనకాలజిస్ట్ సుష్మ తెలిపారు. రాజేష్‌రెడ్డికి ఇంతకుముందు పలు ప్రభుత్వాసుపత్రుల్లో పని చేసిన అనుభవం ఉంది. వారు ప్రజాశక్తితో మాట్లాడారు. రాజా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్‌తో పాటు షుగర్ వైద్య నిపుణులు కూడా ఉన్నారని చెప్పారు. హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీలో కూడా ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మెట్ట ప్రాంత ప్రజలందరూ కూడా విని యోగించుకోవాలని కోరారు. అన్ని రకాల రోగాలకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు. తమ హాస్పిటల్‌లో ప్రత్యేకంగా హెర్నియా, హైడ్రోసిల్, ఫైల్స్, ఫిస్టిల్ల, కాలు వాపు షుగర్ పుండ్లు, గంటలు నొప్పికి ఆపరేషన్, రొమ్ములో కణితలకు ఆపరేషన్, థైరాయిడ్ సంబంధిత ఆపరేషన్లు, పేగు సంబంధిత ఆపరేషన్లు, కాలిన గాయాలు, పిల్లల పుట్టకుండా ఆపరేషన్లు, గర్భసంచి ఆపరేషన్లు, కోతలేని ఆపరేషన్లు లాప్రోస్కోపీ ద్వారా చేయనున్నట్లు తెలిపారు. అలాగే కిడ్నీ, నీరుడు సంచి సంబంధిత వ్యాధులు, గొంతులో కాయలు తొలగించడం వంటివి చేయనున్నట్లు తెలిపారు. అన్ని రకాల ఆపరేషన్లు తక్కువ ధరకే అందిస్తామని చెప్పారు. అతి తక్కువ ఓపి ఖర్చుతో అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ఇసిజి, స్కానింగ్ సదుపాయం, ప్రత్యేకమైన రక్త పరీక్ష కేంద్రం కూడా ఉందని చెప్పారు. 24 గంటలూ ఆసుపత్రిలో వైద్యం అందించనున్నట్లు తెలిపారు.


వైద్యులు సురేష్‌రెడ్డి

వైద్యురాలు సుష్మ

వయోవృద్ధులకు బాసటగా నిలవాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వయోవృద్ధులకు బాసటగా నిలవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమంలో వృద్ధుల హక్కులు, చట్టాలపై ఆదివారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహనా దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకునే ఒక ప్రత్యేకమైన రోజు అని, ఇది వృద్ధులపై వేధింపులు, నిర్లక్ష్యం, దుర్వినియోగం వంటి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలను సూచించడానికి ఒక వేదికని, వృద్ధులు సమాజంలో గౌరవంగా జీవించేందుకు వీలు కల్పిస్తుందని చెప్పారు. ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా వృద్ధుల పట్ల సమాజంలో మంచి అవగాహన, స్ఫూర్తి కలుగుతుందని తెలిపారు. పిల్లలు వారి తల్లిదండ్రుల రక్షణ, పోషణ, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధుల సమస్యలను పరిష్కరించడానికి ప్రతి రెవెన్యూ డివిజనల్ ఆఫీసులో ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో వయోవృద్ధుల సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థను నేరుగా గాని, 15100 లేదా 08812 224555 నెంబర్లను సంప్రదించి సమస్యల పరిష్కారాన్ని పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రేమాలయం నిర్వాహకులు మురళీకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రత్నప్రసాద్

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

అవగాహన బ్రోచర్ ఆవిష్కరించిన ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అదే ముఖ్య మార్గమని ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరినీ మోసాలకు గురి చేస్తున్నారన్నారు. పది రకాల పద్ధతులలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు. వాటిలో మొదటిగా ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి మీ సెల్ నెంబర్‌పై అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయని చెబుతూ మోసం చేస్తున్నారన్నారు. వారు పంపే లింకులను ఓపెన్ చేయడం ద్వారా డబ్బులను తస్కరిస్తున్నారన్నారు. కస్టమ్స్ పార్సిల్సులో నిలిచిపోయి ఉన్నాయని, వాటిని వదలాలంటే నగదు పే చేయాలని మోసాలకు పాల్పడుతూ ఉంటారన్నారు. నకిలీ పోలీసులు, అధికారులు వీడియో కాల్స్ ద్వారా ఫోన్ చేసి మీరు సమాజానికి చేటు చేసే నేరాల్లో ఉన్నారని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తారన్నారు. మరో సందర్భంలో కుటుంబ సభ్యులు, బంధువులు అరెస్టు అయ్యారని, డబ్బులు చెల్లిస్తే వారిని విడుదల చేస్తామని మోసాలకు పాల్పడుతూ ఉంటారన్నారు. ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో ఇన్వెస్ట్ చేస్తే డబ్బులు అధిక మొత్తంలో పొందొచ్చని చెప్పి మోసం చేస్తారన్నారు. ప్రజలు వయసుతో సంబంధం లేకుండా లక్షలాది రూపాయలను ఇందులో ఇన్వెస్ట్ చేసి మోసాలకు గురవుతున్నారన్నారు. క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డు జారీ అయిందని, వాటికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్‌లమని చెప్పి ఫోన్ చేసి లింకులు పంపి బ్యాంకు ఖాతాలో ఉన్న నగదులను చోరీ చేస్తారన్నారు. మరో సందర్భంలో కెవైసి గడువు ముగిసిందని, లింకు ద్వారా కెవైసిని అప్‌డేట్ చేయండని లింకుల ద్వారా డబ్బును తస్కరిస్తారన్నారు. ఇలా పలు మార్గాల్లో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతూ నగదు చోరీ చేస్తున్నారన్నారు. అనుమానాస్పద ఫోన్ నెంబర్లను కచ్చితంగా గమనించుకుంటూ ఉండాలన్నారు. ఆన్‌లైన్ ఇనెస్ట్‌మెంట్ల పట్ల అసలు మొగ్గు చూపరాదన్నారు. కెవైసిలను వ్యక్తిగతంగా బ్యాంకుకు వెళ్లి మాత్రమే అప్‌డేట్ చేసుకోవాలన్నారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ లావాదేవీల వివరాలు ఎవరికీ తెలియజేయకూడదన్నారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ 1800 114000 నెంబర్‌కు, లేదా సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ 1930 ఫిర్యాదు చేయాలని తెలిపారు.

వికలాంగురాలికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఆర్థిక సాయం అందిస్తున్న మేము సైతం టీమ్ సభ్యులు

ముదినేపల్లిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గోన పోలయ్య, సరోజిని దంపతుల కుమార్తె గోన మాధవి (32) కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ నడవలేని నిస్సహాయ స్థితిలో ఉంది. మాధవికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందడం లేదు. ఈ విషయం ఆ కాలనీకి చెందిన దావీదు ద్వారా తెలుసుకున్న మేము సైతం టీమ్ ఆదివారం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. నెల రోజులకు సరిపడా సరుకులు, ఒక రైస్ బ్యాగ్, కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మేము సైతం బృందం సభ్యులు మాట్లాడుతూ ఇకనుంచి ప్రతి నెలా నిత్యావసర సరుకులు మాధవి కుటుంబానికి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి కృపారావు, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమ్మగడ్డ భిక్షాలు, దాకారం సర్పంచి జాస్తి రాఘవేంద్రరావు, భూపతి రవీంద్ర, బాపట్ల సుధీర్, డొక్కు మాల సందీప్‌కుమార్, మొవ్వ ఫణీంద్ర, హైకోర్టు అడ్వకేట్ గుడిపూడి ఇస్రాయిల్ రాజు, పాగోలు విజయసాగర్, బందుల విజయ సాగర్, పరిసే నందీశ్వరరావు, సత్యవోలు గణేష్, నాగదాసి విజయ్, పొడపాటి సుధీర్, దాసరి ప్రకాష్, పరిసిపోగు ప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో జిందాల్ ఇండియా లిమిటెడ్

ఆ కంపెనీ మేనేజర్ డాక్టర్ వి.నవీన్

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జిందాల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటి స్థానంలో ఉందని కంపెనీ మేనేజర్ డాక్టర్ వి.నవీన్ తెలిపారు. ఏలూరులో ఆర్‌ఆర్.పేటలో ఎన్ స్క్వేర్ హోటల్‌లో జిందాల్ ఇండియా డీలర్స్‌తో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఏలూరు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో ఉండే డీలర్లను పిలిచి జిందాల్ ప్రొడక్ట్ గురించి తెలియజేసినట్లు చెప్పారు. జిందాల్ అనేది నెంబర్ వన్ కంపెనీగా ఉందన్నారు. జర్నల్ కంపెనీని డీలర్స్ ప్రోత్సాహంతో ఇంకా ముందుముందుకు తీసు కెళ్లాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. తమ వద్ద కలర్ కోటెడ్ షీట్స్, జిఐ ఎంఎస్ పైప్స్ లభిస్తాయని తెలిపారు. ప్రతిచోట కంపెనీని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజే రూఫింగ్ ప్రొప్రైటర్ నాగార్జున, మేనేజర్ అజయ్‌కుమార్, రూఫింగ్ ఇండస్ట్రీ ప్రొప్రైటర్ కోమల జ్యోతి, నాగార్జున, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిందాల్ ఇండియా కంపెనీ మేనేజర్ నవీన్

195 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ముసునూరు

ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా పలు గ్రామాల్లోని సామాన్య ప్రజలు వైద్యం చేయించుకోవడం చాలా ఆనందాయకంగా ఉందని టిడిపి గుడిపాడు గ్రామ అధ్యక్షులు మందలపు ధర్మారాజు అన్నారు. మండలంలోని గుళ్లపూడి శివారు గుడిపాడు గ్రామంలోని గ్రంథాలయం వద్ద రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ విజయవాడ వారి సౌజన్యంతో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 195 మంది రోగులు వైద్య కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో కంటిలో శుక్లాలు ఉండి ఆపరేషన్ అవసరమని గుర్తించి విజయవాడ హెడ్ ఆసుపత్రికి సిఫార్సు చేశారు. వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడంతో పాటు కళ్లజోళ్లు కుడా పంపిణీ చేయనున్నట్లు వైద్యులు కాష్యా, వినోద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లి గంగారామ్, మందలపు ధర్మరాజు, గద్దే రఘుబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు కాలువలో పేరుకుపోయిన తూడు

జంతు వ్యర్థాలతో దుర్వాసన

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఏలూరు ప్రధాన కాలువలో ఉంగుటూరు నుంచి కైకరం వరకూ గుర్రపు డెక్క దట్టంగా పేరుకుపోయింది. వంతెన ఖానాల వద్ద నిలిచిపోయింది. ఎగువ ప్రాంతాల నుంచి కొట్టుకొచ్చిన జంతు వ్యర్థాలు తూడులో చిక్కుకుని దుర్వాసన వస్తోందని నారాయణపురం, ఉంగుటూరు, కైకరం గ్రామాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీటి ప్రవాహానికి తూడు అడ్డంకిగా ఉందని, వాటిని తొలగించేలా నీటి పారుదల శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని కౌలు రైతు సంఘం నాయకుడు కొర్ని అప్పారావు కోరారు. తూడు కారణంగా కాలువ రేవుల్లో దుర్వాసనతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు.

కాలువలో పేరుకుపోయిన తూడు

జిల్లావ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్

ముమ్మరంగా వాహన తనిఖీలు

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై వాహన తనిఖీలు చేసి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించామని పోలీసులు తెలిపారు. జిల్లాలోని ఏలూరు, పోలవరం, జంగారెడ్డిగూడెం, నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో ఆదివారం సాయంత్రం ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికారులు సంబంధిత రహదారుల వెంబడి విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వాహనదారులను ఆపి రోడ్డుభద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల వచ్చే నష్టాలను వారికి వివరించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారే మృతి చెందుతున్నారన్నారు. అంతేకాకుండా ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంపై కూడా వారికి అవగాహన కల్పించారు. ఇక జాతీయ రహదారుల వెంబడి ఉన్న పోలీస్ స్టేషన్లలో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. గంజాయి, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకు చర్యల్లో భాగంగానే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను పరిరక్షించేందుకు, చట్ట వ్యతిరేకమైన పనులు చేసే వారికి చెక్ పెట్టేందుకు ఈ విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా చైన్ స్నాచింగ్‌లు, రద్దీ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడేవంటివారిపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి వాహనాలు నడిపించే వారికి కూడా కౌన్సెలింగ్ ఇచ్చి ముందస్తు హెచ్చరికలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, పోలవరం సబ్ డివిజన్ల పోలీసు సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పిజిఆర్ఎస్‌లో జెసిచే ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి - ఏలూరు

ఈ నెల 16న సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్‌లో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారని జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు తెలిపారు. జిల్లాస్థాయి పిజిఆర్ఎస్ స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. కొల్లేరుకు సంబంధించి కేంద్ర సాధికారత కమిటీ పర్యటన దృష్ట్యా సోమవారం జిల్లా కలెక్టర్ ఆ కమిటీ వెంట ఉంటారని తెలిపారు.

ఇ కెవైసి చేయించుకుంటేనే 'అన్నదాత సుఖీభవ'

ప్రజాశక్తి - చింతలపూడి

రాష్ట్ర ప్రభుత్వంరైతులకు బాసటగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం పొందాలంటే రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల్లో ఇ కెవైసి చేయించుకోవాలని చింతలపూడి వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు బి.నాగకుమార్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి పొందాలంటే ఒటిపి ద్వారా నమోదు చేసే అవకాశం లేదని, తప్పనిసరిగా రైతులు రైతు సేవా కేంద్రం వద్ద ఇ కెవైసి చేయించుకోవాలని చెప్పారు. అర్హుల రైతుల జాబితా రైతు సేవా కేంద్రాల వద్ద ఉంచినట్లు తెలిపారు. ఇ కెవైసి వేలి ముద్ర వేసిన రైతులకు మాత్రమే అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని చెప్పారు. రైతులు సోమవారం వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రాల వద్ద అర్హుల జాబితా పరిశీలించుకుని ఇ కెవైసి చేయుంచుకోవాలని రైతులకు సూచించారు.

అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్‌గా మనోజ్

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

జీలుగుమిల్లి ఎస్‌సి కాలనీలో ఆదివారం జరిగిన అంబేద్కర్ యూత్ ఎన్నికల్లో యూత్ ప్రెసిడెంట్‌గా గ్రామానికి చెందిన దారా మనోజ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు దళిత సంఘం నాయకులు బి.వెంకటేశ్వరావు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నూతన యూత్ ప్రెసిడెంట్ మనోజ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలతో గ్రామంలో దళిత సమస్యలపై పోరాడతానన్నారు. యూత్ సభ్యుల సహకారంతో గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ నాయకులు ముంగాముడుగు ప్రభాకర్, తలారి సతీష్, రామకృష్ణ, చాబత్తుల శ్రీను, సిరిశెట్టి రాఘవులు, బొంతు రవితేజ, చాబత్తుల అరుణ్, రాజేష్, గడ్డం జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి సిపిఎం జిల్లా శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

సిపిఎం జిల్లా స్థాయి శిక్షణా తరగతులు ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు కొయ్యలగూడెం మండలంలోని కన్నాపురంలోని ఉప్పల కృష్ణ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి తెలిపారు. ఈ తరగతుల్లో 200 మంది కార్యకర్తలు పాల్గొని, మూడు రోజులపాటు ప్రజా సమస్యలు, కార్మిక ఉద్యోగ సమస్యలు, రైతులకు గిట్టుబాటు ధరలు, ఉపాధి కూలీల బకాయిలు, కార్మిక చట్టాలు తదితర అంశాలపై చర్చించి, తదుపరి పోరాట కార్యక్రమాలను రూపొందించనున్నారు. ప్రజా సంఘాల కార్యాలయంలో శుక్ల బోయిని రాంబాబు అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఈ విషయాలను చర్చించారు. ఈ సమావేశంలో ఆకులు దుర్గారావు, ఎస్.శివకుమార్, కె.సీతారాములు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాల విడుదల కోరుతూ నిరసన

ప్రజాశక్తి - చింతలపూడి

ప్రభుత్వాసుపత్రిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల ఐదు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ఎఐటియుసి జిల్లా డిప్యూటీ సెక్రటరీ తోర్లపాటి బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తోర్లపాటి బాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత నాలుగైదు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదన్నారు. 15 నెలల పిఎఫ్ పెండింగ్‌లో ఉందని చెప్పారు. వీటిని తక్షణం విడుదల చేయాలని, లేకపోతే సమ్మెలోకి వెళ్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ చింతలపూడి శాఖ అధ్యక్షురాలు టి.మరియమ్మ, నాగరాజు, కుమారి, వాణి, సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు ముల్లగిరి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి సిపిఐ జిల్లా మహాసభ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జులై 5, 6, 7 తేదీల్లో చింతలపూడిలో జరుగుతున్న సిపిఐ జిల్లా ద్వితీయ మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ ఈ నెల 18వ తేదీన జిల్లాలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల గురవయ్య, బండి వెంకటేశ్వరరావు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 99 ఏళ్లు పూర్తి చేసుకుని వందో సంవత్సరంలో అడుగుపెట్టిందని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్న ఈ సమయంలో సిపిఐ జిల్లా ద్వితీయ మహాసభ చింతలపూడిలో జరుపుకోవటం చాలా సంతోషదాయకమని పేర్కొన్నారు.

ప్రజాశక్తి విద్యారంగ ప్రత్యేక అనుబంధం

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు జూన్ 2025

Advt.feature

ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం

- ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ విధానాల మార్పు సరికాదు
- విద్యారంగ సంస్కరణలతో ప్రాథమిక విద్య చిన్నాభిన్నం
- గందరగోళంగా 9 రకాల పాఠశాలలు
- విద్యాహక్కు చట్టాన్ని తుంగలోకి తొక్కి విధివిధానాలు అమలు
- ఉపాధ్యాయులపై అదనపు పనిభారం తగ్గిస్తేనే పాఠశాలలు బలోపేతం
- ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదైంది. పథకాలు, హామీలు అమలు చేశామని ప్రభుత్వం, పాలకులు చెబుతున్నారు. గత ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణల పేరుతో 117 జిఒ తీసుకొచ్చింది. ఈ జిఒతో విద్యారంగమంతా ఒక కుదుపునకు గురైంది. సంస్కరణల ఫలితంగా రాష్ట్రంలో దాదాపు 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రయివేటు పాఠశాలలకు వెళ్లిపోయారు. ప్రధానంగా ప్రాథమిక పాఠశాలలను విచ్ఛిన్నం చేశారు. 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో కలిపారు. అదే సందర్భంలో ఉన్నత పాఠశాలలో ఉన్న తెలుగు మీడియంను రద్దు చేసి సింగిల్ మీడియంగా ఇంగ్లీష్ మీడియంను తీసుకొచ్చారు. దీంతో సుమారు 16 వేల స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మిగులులోకి వెళ్లిపోయాయి. సంస్కరణల వల్ల అప్పటికే ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులు రద్దు కావడంతోపాటు 16 వేల పోస్టులు కూడా రద్దయిన పరిస్థితి ఉంది. 117 జిఒ వల్ల 3, 4, 5 తరగతులు ఉన్నత పాఠశాలలోకి వెళ్లి ప్రాథమిక వ్యవస్థ విచ్ఛిన్నమయ్యే పరిస్థితిలో యుటిఎఫ్, పిడిఎఫ్, అనేక ఉపాధ్యాయ సంఘాల ఫ్యాప్టో పెద్ద ఎత్తున పోరాటం చేస్తే కొంత వెనకడుగు వేసింది. అయితే ప్రభుత్వం అన్ని పాఠశాలలనూ విలీనం చేయకుండా కేవలం కొన్ని మాత్రమే విలీనం చేసింది.

గందరగోళంగా 9 రకాల పాఠశాలలు

ప్రస్తుత విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తున్న సమయంలో తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే జిఒ 117ను రద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ జిఒను రద్దు చేయడం కాకుండా 117కు ప్రత్యామ్నాయం అని చెప్పి మరికొన్ని జిఒలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ జిఒల సారాంశం చూస్తే కచ్చితంగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను కొనసాగిస్తున్నట్లు, వేగం పెంచుతున్నట్లు స్పష్టమవుతోంది. గత ప్రభుత్వం 117 జిఒ తీసుకొచ్చినప్పుడు మూడు రకాల ..2లో

కొత్త సంస్థలు.. కొంగొత్త కోర్సులు

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో విద్యారంగం రోజురోజుకీ పురోగమిస్తోంది. ఉన్నత విద్యారంగంలో కొత్త కొత్త కోర్సులు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రధాన పట్టణాలకే పరిమితమైన ప్రముఖ విద్యాసంస్థలు నేడు అన్ని పట్టణ, మండల కేంద్రాలకు సైతం విస్తరిస్తున్నాయి. అలాగే విస్తారంగా ఉన్న ప్రభుత్వ విద్యారంగం పాలకుల ప్రయోగాలతో చిక్కిశల్యమవుతూ ముందుకు సాగుతోంది. ఉపాధ్యాయుల కేంద్రీకరణ, మొక్కవోని దీక్ష ఫలితంగా ప్రభుత్వ విద్యాసంస్థలు సైతం మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయి. నిట్ లాంటి జాతీయస్థాయి సంస్థ ఇప్పటికే ఉండగా ఆక్వా యూనివర్శిటీ అడుగులు క్రమేపీ పడుతున్నాయి. ఏలూరులో ఆశ్రంతోపాటు ప్రభుత్వ రంగంలో వైద్య కళాశాల ప్రారంభమైంది. భీమవరం, పాలకొల్లు, నరసాపురం, తణుకు, తాడేపల్లిగూడెం, ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు తదితర ప్రాంతాల్లో పలు విద్యాసంస్థలు కొంగొత్తగా ఏర్పాటవుతున్నాయి.

విద్యారంగంలో పురోగమిస్తున్న ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

గుణాత్మక విద్యాబోధనే లక్ష్యం

బొండాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పొలిమరశెట్టి మోహనరావు

ప్రజాశక్తి - కాళ్ల

విద్యార్థులకు గుణాత్మర విద్యనందించేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని బొండాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పొలిమరశెట్టి మోహనరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. పాఠశాల ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నాలుగుసార్లు నూరుశాతం ఉత్తీర్ణశాతం సాధించినట్లు తెలిపారు. జి.మంజులహాసిని 567 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానం, బి.రేష్మ 556 మార్కులతో ద్వితీయస్థానం సాధించారని తెలిపారు. పాఠశాల స్థాయిలో జి.మౌనిక 549 కె.ఆదిత్య, జి.దుర్గావినయ్‌కుమార్ 543, కె.బెస్లీ, బి.దివ్య 540, ఆర్.యశస్వీనీ 539, కెఎస్ఎస్.వెంకటకుమారి 535, ఎ.పద్మసూర్యశ్రీ, సిహెచ్.వేణుసాయిమాధవి 529, పి.వెంకటపద్మ 528, ఇ.డేవిడ్ బెన్విన్ 518, సిహెచ్.అయ్యప్పస్వామి 510 మార్కులు సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి ఉన్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులు అభినందనీయులన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తున్నారన్నారు. పాఠశాల ఆవరణలో దాతల సాయంతో ఏర్పాటు చేసిన తెలుగుతల్లి, నెహ్రూ, గాంధీ, అంబేడ్కర్, బుద్ధుడు, సర్వేపల్లి రాధాకృష్ణ తదితర విగ్రహాలు అందరిని ఆకర్షిస్తున్నాయన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించేందుకు అనువుగా సభా వేదిక ఉందన్నారు. అదనపు తరగతుల నిర్వహణ, సైన్స్ ల్యాబ్ శాస్త్రీయ దృక్పథంతో సౌకర్యాలు ఉన్నాయన్నారు. విద్యార్థులకు సృజనాత్మక విద్యను బోధించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

జి.మంజుల హాసిని

బి.రేష్మా

ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం

(మొదటి పేజీ నుంచి)

పాఠశాలలు ఉండేవి. మొదటిది ప్రాథమిక పాఠశాలలు, రెండోది యుపి పాఠశాలలు, మూడోది హైస్కూళ్లుగా ఉండేవి. గత ప్రభుత్వం ప్లస్ 2 తీసుకొచ్చి దాన్ని 12వ తరగతి వరకూ పెట్టింది. ఈ సంస్కరణల్లో భాగంగా ఆరు రకాల పాఠశాలలను తీసుకొచ్చింది. అందరినీ గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వారు కూడా అప్పట్లో విమర్శించారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా 9 రకాల పాఠశాలలుగా చెప్పి గందరగోళం సృష్టిస్తోంది. గతంలో ఉన్న పరిస్థితులను చక్కదిద్ది సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పథంలోకి వెళ్లాలి తప్ప విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టబడేలా ప్రస్తుతం తీసుకొచ్చిన సంస్కరణలు ఉన్నాయని పిడిఎఫ్‌గా అభిప్రాయ పడుతున్నాను. దీనిలో భాగంగానే 9 రకాల పాఠశాలలను తీసుకొస్తున్నారు. మోడల్ ప్రయిమరీ స్కూల్స్, ఫౌండేషన్ స్కూల్స్, బేసిక్ స్కూల్స్, ప్లస్ హైస్కూల్ అని చెప్పి ఇలా రకరకాల స్కూళ్ల పేరిట గందరగోళం సృష్టిస్తున్నారు.

విద్యాహక్కు చట్టానికి తూట్లు

రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం ఉన్నత పాఠశాలలో సెక్షన్‌కు 40 మంది విద్యార్థులు ఉండాలని చెబితే గత ప్రభుత్వం 40 నుంచి 59కి పెంచింది. ఈ ప్రభుత్వం దాన్ని 40 మందిని తీసుకురాకుండా 53 మంది విద్యార్థులు సెక్షన్‌కు ఉండాలని తీసుకొచ్చింది. గతంలో 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లోకి కలపడంతో అదనంగా కొన్ని ఉపాధ్యాయులు పదోన్నతి పొందారు. అదే సమయంలో రెండు సెక్షన్లను కలపడం వల్ల 8, 9, 10 తరగతుల్లోని ఉపాధ్యాయ పోస్టులు తగ్గిపోయాయి. ఆ పోస్టులు తగ్గించి ఈ పోస్టులు ఇచ్చారు. ఇప్పుడు 3, 4, 5 తరగతులను వెనక్కి తీసుకురావడం వల్ల అదనంగా వచ్చిన ఉపాధ్యాయ పోస్టులు రద్దయిన పరిస్థితి కన్పిస్తోంది. ఎప్పుడూ లేని విధంగా ఉన్నత పాఠశాలల్లోని స్కూలు అసిస్టెంట్లను ప్రాథమిక పాఠశాలల్లో పిఎస్ హెచ్ఎంలుగా తీసుకొస్తున్నారు. సుదీర్ఘకాలం పాటు వారు ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లగా ఉన్నవాళ్లను ప్రాథమిక పాఠశాలలకు తీసుకొస్తున్నారు. సెక్షన్‌కు ఉన్న విద్యార్థుల సంఖ్యను పెంచి ఉపాధ్యాయులు ఎక్కువైపోయారనే నెపంతో సరప్లస్ కిందకు తీసుకొస్తున్నారు. అంటే విద్యారంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే ఒక పాఠశాలను అదనంగా పెట్టాలి, ఒక టీచర్‌ను అదనంగా ఇవ్వాలి. లేదంటే పిల్లలను అదనంగా పెంచాలిగానీ దానికి భిన్నంగా టీచర్ల సంఖ్యను పాఠశాలల సంఖ్యను కుదిస్తున్నారు.

తెలుగునాట తెలుగు మీడియం తొలగింపు

ఏ మీడియంలో చదువుకోవాలో పిల్లలకు హక్కు ఉండాలి. ఏ మీడియంలో చదువుకోవాలో ఆ హక్కును మొత్తం తీసివేసి ఇంగ్లీష్ మీడియంను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. అయితే తెలుగువారున్న ఈ ప్రభుత్వంలో తెలుగు మీడియం తీసివేయడం బాధాకరమైన విషయం. ఉపాధ్యాయుల సంఖ్యకు విద్యార్థుల సంఖ్యకు విద్యాహక్కు చట్టానికి అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలి. బదిలీలు, ఉద్యోగోన్నతుల పేరు చెప్పి చాలా గందరగోళం సృష్టిస్తున్నారు. విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలి. గతంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, యుపి పాఠశాల, ఉన్నత పాఠశాల, ప్లస్ టు పాఠశాలలను బలోపేత చేసేలా చర్యలు ఉండాలి తప్ప వాటిని బలహీనపర్చేలా ఉండకూడదని అభిప్రాయ పడుతున్నాను.

అదనపు పని భారంతో కుంటుపడుతున్న విద్యాబోధన

పూర్వం ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠం చెప్పే పని మాత్రమే ఉండేది. నేడు ప్రభుత్వం విద్యారంగం గురించి, విద్యాభివృద్ధి గురించి అనేక పథకాలు పెడుతూ ఉంది. ఆ పథకాలను వ్యతిరేకించట్లేదుగాని అమలు చేయడానికి ప్రత్యామ్నాయ యంత్రంగాన్ని ఏర్పాటు చేసుకోవాలి. అయితే ఆ విధమైన ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోకుండా ఆ పనులను కూడా ఉపాధ్యాయులచే చేయిస్తున్నారు. ప్రతి పాఠశాలలో ప్రభుత్వ పథకాలు అమలు చేయడానికి కంప్యూటర్ టీచర్‌నుగానీ, కంప్యూటర్ ఆపరేటర్‌నుగానీ నియమించాలని కోరుతున్నాను. అంతేకాకుండా రెగ్యులర్ ఉపాధ్యాయులు మాదిరిగానే విద్యార్థులకు కంప్యూటర్ విజ్ఞానం అందించడానికి డిఎస్‌సి ద్వారానే కంప్యూటర్ సబ్జెక్ట్ టీచర్‌ను కూడా నియమించాలి. ఉపాధ్యాయులకు శిక్షణ పేరుతో అదనపు భారాలు వేసి పాఠశాలలకు దూరం చేస్తున్నారు. ఉపాధ్యాయులకు ఇతర పనులేమీ అప్పగించకుండా విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి మాత్రమే పరిమితం చేస్తేనే ప్రభుత్వ విద్యారంగం బలోపేతమవుతుంది. ఒకవైపు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నప్పుడు కూడా ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధన చేయకుండా వివిధ రకాల పనులు అప్పగించి బోధన కుంటుపడేలా చేయరాదు. ఉపాధ్యాయులను కేవలం విద్యాబోధనకే పరిమితం చేస్తే అత్యంత మెరుగైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థుల నడవడిక చిన్నాభిన్నం

విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పిడిఎఫ్ తరపున సూచన చేయదలుచుకున్నాను. గతంలో విద్యార్థి పాఠశాలకు వచ్చే సందర్భంలో ఒక క్లీన్ మైండ్ సెట్‌తో అంటే ఒక వైట్ పేపర్ మైండ్ సెట్‌తో పాఠశాలకు వచ్చేవాడు. అటువంటి వైట్ పేపర్ మైండ్‌సెట్‌తో వచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు దేశానికి ఉపయోగపడే ఒక మంచి పౌరునిగా అతనికి మంచి నాలెడ్జి, ఒక సబ్జెక్ట్‌ను సామాజిక స్పృహను అందించే విద్యార్థులను చాలా సులభంగా తయారు చేసేవారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావంతో సెల్‌ఫోన్లు, ట్యాబులు, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ఉపయోగించడం వల్ల ఈ ప్రభావం విద్యార్థులపై పడుతోంది. దీంతో వారి మనస్సులు కలుషితమై మెదడు మొద్దుబారుతున్న పరిస్థితి ఉంది.

ఇటీవలకాలంలో విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై గౌరవ తగ్గిన పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఉపాధ్యాయులపై విద్యార్థులు తిరగబడి అవమానించే విధంగా మాట్లాడటం పెరిగింది. అదే సమయంలో విద్యార్థులను ఉపాధ్యాయులు మందలిస్తున్నప్పుడు తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై దురుసుగా వెళ్లడం కూడా పెరిగింది. దీంతో ఉపాధ్యాయులు అంత స్వేచ్ఛగా పని చేయలేని పరిస్థితి ఉంది. దీనంతటికీ విషపూరితమైన సోషల్ మీడియా ప్రభావమే కారణం. తల్లిదండ్రులు కూడా వారి పిల్లల మైండ్‌సెట్ ఎలా ఉంది, సోషల్ మీడియాకు దూరంగా ఉండనిస్తున్నారా.. లేదా, వారికి అవసరమైన అంశాలపై దృష్టి పెడుతున్నారా, లేక దారి మళ్లుతున్నారా అనేది పరిశీలించాలి. అప్పుడే విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దబడతారు.

– ప్రజాశక్తి, భీమవరం



విద్యారంగంలో సమూల మార్పులు

- 244 మోడల్ ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు
- 'పది' పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం
- ప్రయివేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత విద్య అమలు
- పాఠ్యపుస్తకాలు, విద్యాసామగ్రి పంపిణీ
- జిల్లా విద్యాశాఖాధికారి ఇవివిఎన్ఎస్ఎస్‌బిఎల్.నారాయణ

ప్రజాశక్తి - భీమవరం

విద్యారంగంలో ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాలతో సమూల మార్పులు వచ్చాయని పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి ఇవివిఎన్ఎస్ఎస్‌బిఎల్.నారాయణ అన్నారు. మోడల్ ప్రైమరీ స్కూళ్లు, అప్పర్ ప్రైమరీ స్కూళ్లు, ఫౌండేషన్ స్కూళ్లు, బేసిక్ ప్రైమరీ, ఆదర్శ పాఠశాలలు వంటి తొమ్మిది రకాల పాఠశాలల ఏర్పాటుతో విద్యావ్యవస్థ కొత్త పుంతలు తొక్కనుందని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఆయన 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వివరాలు వెల్లడించారు.

ప్రశ్న: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకతలు ఏమిటి?

డిఇఒ: క్వాలిఫైడ్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన సాగిస్తున్నాం. ప్రశాంత వాతావరణంలో విశాలమైన తరగతి గదులు, ఫర్నీచర్‌తోపాటు సకల సౌకర్యాలు కల్పిస్తున్నాం. నూరుశాతం ఇంగ్లీషు మీడియంలో బోధన, ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్ (ఐఎఫ్‌పి) ద్వారా డిజిటల్ విద్యాబోధన సాగిస్తున్నాం. స్మార్ట్ టీవీల ద్వారా డిజిటల్ కంటెంట్, అత్యాధునిక ఆట స్థలాలు, ఇండోర్ కోర్టులు, మ్యాథ్స్ ల్యాబ్‌ల ద్వారా ఉత్తమ శిక్షణ అందిస్తున్నాం. అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ద్వారా సైన్స్ ప్రయోగాలు, లైబ్రరీ, సైన్స్, పిఎఎల్ అండ్ ఎస్‌టిఇఎం ల్యాబ్‌లు ఏర్పాటు చేశాం. ఎన్‌సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ, విద్యార్థినులకు ఆత్మ రక్షణ (కరాటే) శిక్షణ అందిస్తున్నాం. వృత్తి విద్యా కోర్సుల ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్, పిఎంఎస్‌హెచ్‌ఆర్‌ఐ పథకం ద్వారా పాఠశాలల్లో సౌకర్యాలు అభివృద్ధి చేశాం. సైన్స్ ఫేర్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రత్యేక అవసరాల పిల్లలకు సైతం విద్యకు అవసరమైన ఉపకరణాలు పంపిణీ చేస్తున్నాం. విద్యాప్రమాణాలు పెంచేందుకు ప్రతి పంచాయతీ, వార్డుకు ఆదర్శ ప్రాథమిక పాఠశాల, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడి నియామకం చేపట్టాం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల ద్వారా విద్యార్థుల ప్రగతిని నివేదించేందుకు పలు చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు ఏమిటి?

డిఇఒ : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించింది. దీనిలో ప్రధానంగా ఉచిత విద్య, తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికీ రూ.15 వేలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా పోషకాహారం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర ద్వారా మూడు జతల యూనిఫారం, స్కూల్ బ్యాగ్‌లు, షూస్, సాక్స్, పాఠ్య, నోటు పుస్తకాలు, అబ్బాయిలకు బెల్టు, స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం, ఆధునిక మరుగుదొడ్లు, రక్తహీనత నివారణకు రాగిజావ, చిక్కీలు, నెలకోసారి వైద్య పరీక్షలు, ఐరన్, ఫోలిక్ మాత్రలు, నులి పురుగుల నివారణ కోసం మాత్రలు వంటివి పంపిణీ చేస్తున్నాం.

ప్రశ్న: జిఒ 117 ప్రత్యామ్నాయంగా వచ్చిన జిఒలతో విద్యారంగంలో ఎటువంటి మార్పులు వచ్చాయి?

డిఇఒ : ప్రత్యామ్నాయ 117 జిఒలతో విద్యారంగంలో సమూల మార్పులు చోటుచేసుకున్నాయి. విద్యారంగం అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశాయి. ప్రభుత్వ నిర్ణయంతో పాఠశాలలు బలోపేతం కానున్నాయి. దీనిలో భాగంగా తొమ్మిది రకాల పాఠశాలలను ఏర్పాటు చేశాం. జిల్లాలో 244 మోడల్ ప్రైమరీ, 27 యుపి పాఠశాలలను ఏర్పాటు చేశాం. అలాగే 186 ఫౌండేషన్ పాఠశాలలు, 730 బేసిక్ పాఠశాలలు, 244 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు, 34 ఉన్నత పాఠశాలలు, 233 హైస్కూళ్లు ఏర్పాటు చేశాం. జిల్లాలో మొత్తం 1428 ప్రభుత్వ పాఠశాలలు, సుమారు 500 ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయి.

ప్రశ్న: పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టారు?

డిఇఒ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు అన్ని చర్యలూ తీసుకున్నాం. గతం కన్నా విద్యార్థుల సంఖ్యను పెంపొందించేందుకు చర్యలు చేపట్టాం. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రత్యేకతలపై ప్రత్యేకంగా లక్ష కరపత్రాలను ముద్రించాం. వీటి ద్వారా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసేందుకు చర్యలు తీసుకున్నాం. విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన

..4లో







టెన్త్ ఫలితాల్లో 'సూర్య' ప్రభంజనం

'షైనింగ్ స్టార్స్' అవార్డులు సైతం సొంతం

నర్సరీ నుంచి ఇంటర్ వరకూ నాణ్యమైన విద్యాబోధన

ప్రిన్సిపల్ వేములపల్లి దుర్గా చైతన్యకుమార్

సూర్య స్కూల్

ప్రజాశక్తి - ఉంగుటూరు

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోనే అత్యధిక మార్కులు సాధించి గొల్లగూడేనికి చెందిన శ్రీ సూర్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ (స్కూల్, కాలేజీ) ప్రభంజనం సృష్టించిందని, మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుందని ప్రిన్సిపల్ వేములపల్లి దుర్గా చైతన్యకుమార్ అన్నారు. 35 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 550 మార్కులు దాటిన వారు 12 మంది, 500కుపైబడి మార్కులు దాటిన వారు 15 మంది ఉన్నారన్నారు. సొంగా లాస్య జాహ్నవి 586 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. గౌతు పూజిత లక్ష్మీదుర్గ 584 మార్కులు, ముళ్లపూడి నయన సాయి 578 మార్కులు సాధించారని తెలిపారు.

ప్రిన్సిపల్ వి.దుర్గా చైతన్యకుమార్

షైనింగ్ స్టార్స్‌కు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు అందజేసే షైనింగ్ స్టార్స్ అవార్డులకు మండలంలో ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ఎంఇఒ, ఏలూరు డివైఇఒ నిమ్మగడ్డ రవీంద్రభారతి వెల్లడించారు. పదో తరగతిలో 500 (83.33 శాతం) మార్కులకుపైగా సాధించిన వారిని ఈ అవార్డు కోసం ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. వీరికి రూ.20 వేల నగదు, పతకం, సర్టిఫికెట్ ఇటీవల జరిగిన వేడుకల్లో అధికారులు అందజేశారు. ఎస్‌సి-1, ఒసి-2, బిసిఎ-1, బిసిడి-1 మొత్తం ఐదుగురు ఎంపికవ్వగా అందులో ముగ్గురు విద్యార్థులు సూర్య స్కూల్ వారే కావడం అరుదైన ఘనత. గొల్లగూడెం శ్రీసూర్య స్కూల్ నుంచి సొంగ లాస్య జాహ్నవి, గౌతు పూజిత లక్ష్మీదుర్గ, ముళ్లపూడి నయన సాయి ఎంపికవ్వడం తమకు గర్వకారణంగా ఉందని, నాణ్యమైన విద్యను అందిస్తున్నామనే దానికి ఇదే నిదర్శనమని ప్రిన్సిపల్ వేములపల్లి దుర్గా చైతన్య తెలిపారు.

ఎం.నయనసాయి

ఎస్.లాస్య జాహ్నవి

జి.పూజిత లక్ష్మీదుర్గ

నర్సరీ నుంచి ఇంటర్ వరకూ ఒకే ప్రాంగణం

గొల్లగూడెం-నల్లమాడు వెళ్లే దారిలో దాదాపు నాలుగు ఎకరాల సువిశాల విస్తీర్ణంలో క్రీడా ప్రాంగణంతోపాటు అధునాతన తరగతి గదులు, హాస్టల్ వసతులతో నామినల్ ఫీజులతోనే కార్పొరేట్ స్థాయి విద్యాబోధన శ్రీసూర్య ప్రత్యేకత అని ప్రిన్సిపల్ తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో నర్సరీ నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఇంటర్మీడియట్ కోర్సులను కూడా ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. కాలేజీ విద్యార్థుల కోసం హాస్టల్ వసతి, డే స్కాలర్స్ కోసం ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించామని నిర్వాహకులు వివరించారు.

విజయం కోసం ప్రయత్నించడమే జీవితం కాకూడదు.

విలువల కోసం జీవించడమే లక్ష్యం కావాలి.

- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త

విద్యారంగంలో సమూల మార్పులు

(మూడో పేజీ నుంచి)

కల్పించడంతోపాటు గ్రామగ్రామాన ప్రభుత్వ బడుల గొప్పతనం, ప్రభుత్వం అందిస్తున్న సహకారంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం.

ప్రశ్న: పదో తరగతి పరీక్షా ఫలితాలు ఏవిధంగా ఉన్నాయి? ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఏమైనా ప్రోత్సాహకం అందించారా?

డిఇఒ: జిల్లావ్యాప్తంగా 21,531 మంది పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాశారు. వీరిలో 17,695 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 9090 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1500 మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. జిల్లావ్యాప్తంగా 82.15 ఉత్తీర్ణతా శాతం నమోదైంది. గతేడాది ఫలితాల్లో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో 23వ స్థానానికి పరిమితమైతే ఈ ఏడాది 16వ స్థానంలో నిలిచింది. ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఫలితంగానే పదో తరగతి పరీక్షల్లో అత్యున్నత ఫలితాలు సాధించాం. ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన మండలానికి ఆరుగురు విద్యార్థుల చొప్పున ప్రతిభా అవార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న: వచ్చే ఏడాది పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రణాళిక రూపొందించారా?

డిఇఒ: ఈ ఏడాది వచ్చిన ఫలితాలు అందరిలో ఉత్సాహాన్ని నింపాయి. ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించాం. నవంబర్ నాటికి సిలబస్ మొత్తం పూర్తి చేయాలనే లక్ష్యాన్ని తీసుకున్నాం. ఆ తర్వాత ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడంతోపాటు గ్రేడులుగా విభజించి విద్యార్థుల మేధస్సుకు అనుగుణంగా తీర్చిదిద్దనున్నాం. వచ్చే ఏడాది అద్భుతమైన అత్యుత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం.

ప్రశ్న: పాఠ్య పుస్తకాలు, విద్యాసామగ్రి ఎంతవరకు వచ్చాయి?

డిఇఒ: పాఠ్యపుస్తకాలు, విద్యాసామగ్రి ఇప్పటికే వచ్చేశాయి. 4,85,291 పాఠ్య పుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయి. వీటిని ఆయా మండల కేంద్రాలకు తరలించి అక్కడ నుంచి పాఠశాలలకు పంపించేలా చర్యలు తీసుకున్నాం. జిల్లావ్యాప్తంగా 99.74 శాతం పుస్తకాలు వచ్చాయి. మిగిలిన పుస్తకాలు, విద్యా సామగ్రి త్వరలో రానున్నాయి.

ప్రశ్న: ప్రయివేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేయడంతోపాటు అధిక ధరలకు పుస్తకాలు, విద్యాసామగ్రి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మీరు ఏ విధమైన చర్యలు చేపట్టారు?

డిఇఒ: ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేసినా, అధిక ధరలకు పుస్తకాలు, విద్యా సామగ్రిని విక్రయించినా చర్యలు తీసుకోవడానికి వెనుకాడం. ఇటువంటి పాఠశాలలపై ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే విద్యా శాఖ నుంచి ప్రయివేట్ పాఠశాలలకు మార్గదర్శకాలు ఇచ్చాం. విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రయివేట్ పాఠశాలలు నడుచుకోవాలి. లేకపోతే చర్యలు తప్పవు.

ప్రశ్న: ప్రయివేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత విద్యలో భాగంగా 25 సీట్ల కేటాయింపు జరుగుతుందా?

డిఇఒ: విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రతి ప్రయివేట్ పాఠశాలలో 25 మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాల్సి ఉంది. ఈ ప్రక్రియ జిల్లాలో అమలవుతోంది. ఇప్పటికే మొదటి విడతలో 912 మంది పేద విద్యార్థులు ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకున్నారు. మరో రెండు విడతల్లో మరి కొంతమందికి ఉచిత విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న: విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మీరిచ్చే సూచనలు ఏమిటి?

డిఇఒ: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు భరోసాగా ఉన్నాయి. పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు పుష్కలంగా ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్ ల్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన సాగిస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి నిర్ణయం తీసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తే వారి భవిష్యత్తు పూలబాటవుతుంది.

బెస్ట్ స్టూడెంట్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ లయన్ కృష్ణంరాజు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

తమ స్కూల్లో చదివే ప్రతి స్టూడెంట్‌ను బెస్ట్ స్టూడెంట్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తామని ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ లయన్ కృష్ణంరాజు అన్నారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. గత 31 సంవత్సరాలుగా క్రమశిక్షణతోపాటు విద్యార్థులకు ఒత్తిడి లేకుండా విద్యాబోధన సాగిస్తున్నామన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు సమిష్టి కృషితో ప్రతియేటా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలోనే కార్పొరేట్ సంస్థలకు దీటుగా తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని వివరించారు. చదువుతోపాటు జాతీయ, రాష్ట్రస్థాయిలో జరిగే అన్ని రకాల పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు అద్భుత విజయాలు సాధిస్తున్నారన్నారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమంలో మన రాష్ట్రం నుండి ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొనగా, తమ స్కూల్ నుండి తొమ్మిదో తరగతి విద్యార్థి బిఎస్ఎస్.శశికాంత్ పాల్గొన్నారని తెలిపారు. చదువుతోపాటు క్రీడలు, డ్యాన్స్, కరాటే, యోగా, ధ్యానం వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులు అంటే చదువుతోపాటు సామాజిక బాధ్యత ఎంతో అవసరమని, దీంతో విద్యార్థి దశ నుండి సేవాభావం అలవర్చేలా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం కోసం నిపుణులతో అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే విద్యార్థులు ఆటవిడుపు కోసం విజ్ఞాన విహారయాత్రలు చేపడుతున్నామని, దీంతో వారు అన్ని విషయాలూ తెలుసుకుంటున్నారని అన్నారు. ప్రతి స్టూడెంట్ డేకు ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సహించడానికి బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు.

పది ఫలితాల్లో విజయభేరి

ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఎంఎస్ఎన్.శివాని 587 మార్కులతో స్కూల్ ఫస్ట్ సాధించగా, 81 మంది విద్యార్థులు 540 మార్కులు సాధించారని, 500 మార్కులకుపైగా 125 మంది సాధించారని తెలిపారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థి తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల పట్టుదలతోనే అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నామన్నారు. అతి తక్కువ ఫీజులతో స్కూల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని వివరించారు.

నాట్‌లో నేషనల్ ర్యాంక్

జాతీయస్థాయి నాట్ టాలెంట్ టెస్ట్‌లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ తమ విద్యార్థిని ఎస్‌వి.వైష్ణవి నాగసాయి సాధించిందని తెలిపారు. ఆమెకు స్కూల్ తరపున రూ.25 వేల నగదు బహుమతి అందించి అభినందించినట్లు తెలిపారు.

ఉషోదయలో తక్కువ ఫీజుతో కార్పొరేట్ విద్య

షైనింగ్ స్టార్స్ అవార్డుకు విద్యార్థి ఎంపిక

సంస్థ ఫౌండర్, ప్రిన్సిపల్ గుణ్ణం బుల్లెబ్బాయి

ప్రజాశక్తి - ఉంగుటూరు

గ్రామీణ ప్రాంతంలో తక్కువ ఫీజులతో కార్పొరేట్‌స్థాయి విద్య అందించడమే తమ లక్ష్యమని ఉషోదయ హైస్కూల్ వ్యవస్థాపకులు, ప్రిన్సిపల్ గుణ్ణం బుల్లెబ్బాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అందరికీ తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించడానికి 1991లో నారాయణపురం గ్రామంలో ఉషోదయ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించామన్నారు. సంస్థను తొలుత ప్రైమరీ విద్యతో ప్రారంభించినట్లు తెలిపారు. అంచెలంచెలుగా హైస్కూల్ స్థాయికి ఎదిగిందన్నారు. సమీప గ్రామాలు, ఇతర మండలాల నుంచి విద్యార్థులను ఆకర్షించి మెరుగైన విద్యను అందిస్తూ అందరి అభిమానాన్ని చురగొన్నామని ఆయన తెలిపారు. సువిశాలమైన సొంత భవనాలు, విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు అతి పెద్ద ఆటస్థలం, సమీప గ్రామాల నుంచి విద్యార్థులను పాఠశాలకు చేర్చేందుకు సొంత బస్సు సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. క్రీడలు, సంగీతం, డ్యాన్స్, భగవద్గీత, కరాటేలో శిక్షణ ఇస్తున్నామన్నారు. బుల్లెబ్బాయ్, గీతావాణి దంపతులు తరగతి విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. చదువుతో పాటు సమాజ సేవలపై విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు హైస్కూల్ ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకూ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత, మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధిస్తున్నారన్నారు. ఈ ఏడాది స్కూల్ టాపర్ పి.ఖ్యాతి సాయిశ్రీ పదో తరగతి ఫలితాల్లో విజయఢంకా మోగించారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు షైనింగ్ స్టార్స్ అవార్డు తమ పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. శశి విద్యాసంస్థల గ్రూప్ సిలబస్‌తో మరింత నాణ్యమైన బోధన చేపట్టనున్నామని తెలియజేశారు. పదో తరగతిలో 37 మందికి 35 మంది విద్యార్థులు 500కుపైబడి మార్కులు సాధించారని వెల్లడించారు. వారి విజయానికి స్కూల్ డైరెక్టర్ గుణ్ణం గీతావాణి సారథ్యంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. తమ స్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులు నేడు పారిశ్రామికవేత్తలు, వైద్యులు, బ్యాంకర్లు, ప్రభుత్వ ఉద్యోగులుగా నిలవడం చాలా సంతృప్తినిస్తుందని గుణ్ణం బుల్లెబ్బాయ్, గీతావాణి దంపతులు తెలిపారు.



అధునాతన విద్యావిధానం 'శ్రీ వశిష్ట' లక్ష్యం

పాఠశాల ఛైర్‌పర్సన్ మనోహర్, డైరెక్టర్ శ్రీకాంత్, ప్రిన్సిపల్ విజయబాబు యాదవ్, సెక్రటరీ, కరస్పాండెంట్ మృణాళిని

మనోహర్


శ్రీకాంత్


అనిల్‌కుమార్

విజయబాబుయాదవ్

మృణాళిని

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఆధునిక పోటీ ప్రపంచంలో అధునాతనమైన విద్యను అందించటమే లక్ష్యంగా శ్రీ వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రణాళికాబద్ధంగా ముందడుగులు వేస్తున్నట్లు పాఠశాల ఛైర్‌పర్సన్ పామర్తి మనోహర్, డైరెక్టర్ మరీదు శ్రీకాంత్, ప్రిన్సిపల్ కొణతం విజయబాబు యాదవ్, సెక్రటరీ, కరెస్పాండెంట్ పిఆర్‌కె.మృణాళిని తెలిపారు. జిల్లా పరిధిలోని రెవెన్యూ డివిజన్ కేంద్రమైన నూజివీడు పట్టణంలో శ్రీసత్యనారాయణ థియేటర్ ఎదుట 2025-26 విద్యా సంవత్సరం నుంచి శ్రీ వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ బట్టీ పట్టే పాత విధానానికి స్వస్తి పలికి, పోటీ ప్రపంచంలో చిన్నారి విద్యార్థులు సైతం స్వశక్తితో విజేతలుగా నిలిచే విధంగా అధునాతనమైన విద్యను అందించనున్నట్లు తెలిపారు. ఉదయం ఐదు గంటలకు నిద్ర లేచింది మొదలు రాత్రి 10 గంటలకు పడుకునే వరకు చదివించడం, చూడకుండా రాయించడం ఇదేనా చదువు అంటే... ఈ విధానంతో చదువు యాంత్రికంగా మారడం వల్ల విద్యార్థులకు వారి బాల్యానికి ప్రతిబంధకంగా తయారవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పాత విధానాలకు, మూస ధోరణులకు తిలోదకాలిస్తూ వినూత్న రీతిలో విద్యార్థులు ఇష్టపడే విధంగా చదువును అందించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా లెర్నింగ్ మెదడాలజీలో విద్యను అందించడానికి శ్రీ వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవిర్భవించినట్లు వివరించారు. తమ పాఠశాల ద్వారా బట్టీ పట్టించి చదివించటం అనేది ఎప్పటికీ ఉండదని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఆడియో, వీడియో, ప్లే వే మెథడ్ ద్వారా విద్యాబోధన అందించనున్నట్లు తెలిపారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు అబాకస్, వేదిక్ మాథ్స్ ఒలంపియాడ్ ప్రోగ్రాం ఉంటుందన్నారు. అధునాతనమైన పద్ధతిలో కంప్యూటర్ విద్యాబోధన చేస్తామని చెప్పారు. విశాలమైన ఎయిర్ కండిషన్ క్లాస్ రూములు, విశాలమైన ఆటస్థలం ఆహ్లాదకరంగా సిద్ధం చేసినట్లు చెప్పారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఐఐటి, జెఇఇ, నీట్ ఫౌండేషన్ క్లాసులు నిర్వహించటం తమ ప్రత్యేకతగా వివరించారు. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు, యోగా, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థుల్లో చదువు పట్ల అమితాశక్తి పెంపొందిస్తామన్నారు. విద్యతో పాటు కాంపిటీషన్స్, థీమ్ బేస్డ్ యాక్టివిటీస్ నిర్వహిస్తామన్నారు. 15 ఏళ్ల అనుభవం కలిగిన నిష్ణాతులైన అధ్యాపకులతో విద్యార్థులకు సులువైన రీతిలో విద్యాబోధన అందించనున్నట్లు చెప్పారు. అన్ని రూట్లకు తమ విద్యాసంస్థ బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. ప్రతివారం విద్యార్థులకు వీకెండ్ టెస్ట్ నిర్వహించి, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రస్ఫూటం చేస్తామన్నారు. స్కూల్, తరగతి గదుల్లో ఇంగ్లీషులోనే మాట్లాడే విధంగా విద్యార్థులను తయారు చేయనున్నట్లు తెలిపారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా ప్రతిభావంతులుగా తయారు చేస్తామన్నారు. అధునాతనమైన ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, కంప్యూటర్ ల్యాబ్స్ విద్యార్థులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రూప్ డిస్కషన్ ద్వారా విద్యార్థులకు క్లాస్ రూమ్ ప్రజెంటేషన్ వంటి పద్ధతులతో సబ్జెక్టుపై పూర్తి అవగాహన కల్పించి, మరిచిపోకుండా జ్ఞాపకశక్తి పెంపొందించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. జీవితంలో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో నేర్పించి మన దేశానికి ఆదర్శవంతులైన శాస్త్రవేత్తలుగా, డాక్టర్లుగా, ఇంజినీర్లుగా, ఉన్నత పదవులు అలంకరించే అధికారులుగా, గొప్ప పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడం తమ విద్యా సంస్థ ప్రణాళికగా తెలిపారు. భావి భారత పౌరులకు శ్రీ వశిష్ట ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఓ చక్కని పునాదిగా నిలిచి విద్యావ్యవస్థలో ఓ గొప్ప చరిత్ర సృష్టించబోతుందని తెలిపారు.

పేదలకు ఉన్నత విద్య అందించడమే లక్ష్యం

శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల ఛైర్మన్ మోహనరావు, డైరెక్టర్లు రవిబాబు, సాంబశివరావు, సత్యనారాయణ

మోహనరావు

సాంబశివరావు

రవిబాబు

సత్యనారాయణ

ఇంటర్నేషనల్ స్కూల్ భవనం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల ఛైర్మన్ మేడ మోహనరావు, డైరెక్టర్లు డాక్టర్ గొల్లపూడి రవిబాబు, తోటకూర సాంబశివరావు, మోరం పూడి సత్యనారాయణ తెలిపారు. ఇంతటి గొప్ప విద్యా సంస్థకు డైరెక్టర్లుగా ఎదిగే అవకాశం లభిస్తుందని ఎన్నడూ ఊహించలేదని వారు చెప్పారు. ఈ సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడారు. మధ్యతరగతి వ్యవసాయ కుటుంబాల్లో జన్మించిన తాము పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించడమే జీవిత లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందడుగులు వేస్తున్నామని తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని మండల కేంద్రమైన విస్సన్నపేటలో 1989లో, నూజివీడు పట్టణంలో 2001లో స్కూల్, ఇంటర్, డిగ్రీ కళాశాలలను విద్యావేత్త మోహనరావు శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థలను స్థాపించినట్లు తెలిపారు. 2004 నాటికి శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఇసి గ్రూపుల్లో 150 మంది విద్యార్థులు విద్యనభ్యసించేవారని చెప్పారు. నేడు ఇంటర్‌లో వెయ్యి మంది విద్యార్థులు చదువుతుండగా, 28 మంది ఫ్యాకల్టీ విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. 2001లో డిగ్రీ కళాశాలలో బిఎస్‌సి కంప్యూటర్, ఎంపిసి, ఎంఎస్‌సిఎస్, సిబి జెడ్, బీకాం కోర్సులు కంప్యూటర్స్, జనరల్, బిఎ కోర్సుల్లో 650 మంది విద్యార్థులు చదవగా 20 మంది అధ్యాపకులు విద్యాబోధన అందించేవారన్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్ విద్య వైపు తల్లిదండ్రులు, విద్యార్థుల చూపు మరలడంతో డిగ్రీ కళాశాలలో 300 మంది విద్యార్థులు చదువుతుండగా 20 మంది ఫ్యాకల్టీ విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. 2006లో ఫార్మసీ కళాశాల ద్వారా ప్రతి ఏటా వంద మంది విద్యార్థులకు 25 మంది ఫ్యాకల్టీ సిబ్బంది విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఇంటర్‌లో శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాలకు నాలుగుసార్లు స్టేట్ ఫస్ట్ ర్యాంక్, ఎంసెట్, జెఇఇ, మెయిన్స్‌లో మంచి ర్యాంకులు సాధించి ప్రతిష్టాత్మక నిట్‌లలో సీట్లు, నీట్ పరీక్షలో మంచి ర్యాంకులు సాధించి డాక్టర్ సీట్లు సాధించారని చెప్పారు. డిగ్రీ కళాశాలలో నాలుగుసార్లు యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంకులను విద్యార్థులు సాధించారన్నారు. తమ కళాశాలలో చదివిన విద్యార్థులు డిఆర్‌డిఎలో శాస్త్రవేత్తలుగా, మల్టీనేషన్ కంపెనీల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా, డాక్టర్లుగా, ఛార్టర్డ్ అకౌంటెంట్లుగా, ప్రభుత్వ రంగంలోని అనేక శాఖల్లో అధికారులుగా స్థిరపడినట్లు చెప్పారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో వందలాది సంఖ్యలో తమ విద్యార్థులు స్థిరపడి గొప్పగా జీవిస్తున్నట్లు తెలిపారు.

ఇంటర్నేషనల్ స్కూల్ పెద్దపెద్ద నగరాలకు మాత్రమే పరిమితం కావడం సరికాదని, చిన్న పట్టణాలకు, పల్లెలకు కూడా చేరువ చేయాలనే సత్సంకల్పంతో ఆరు ఎకరాల సువిశాల ప్రాంగణంలో అన్ని సౌకర్యాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభించినట్లు రవిబాబు చెప్పారు. ఎసి తరగతి గదులు, డిజిటల్ క్లాస్ రూమ్స్, విశాలమైన క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ ఫూల్, యాక్టివిటీ బేస్డ్ ఎడ్యుకేషన్ అందించడం తమ ప్రత్యేకత అని తెలిపారు. తరగతి గదికి 30 మంది విద్యార్థులు ఉంటారని చెప్పారు. ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి అనుభవం, నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులు తమ ఇంటర్నేషనల్ స్కూల్లో విధులు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం బస్సు సౌకర్యం ఉందని, రానున్న రోజుల్లో హాస్టల్ సౌకర్యం కూడా కల్పిస్తామని తెలిపారు.

ఈ ఏడాది తొమ్మిదో తరగతి వరకు హైస్కూల్‌ను ప్రారంభించామన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో పదో తరగతి కూడా ప్రారంభిస్తామని తెలిపారు. విజయవాడ, ఏలూరు వంటి నగరాలతో పోల్చితే సామాన్యులకు అందుబాటులో తమ ఇంటర్నేషనల్ స్కూల్ ఫీజులు ఉంటాయన్నారు. మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల్లోని చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించటమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. నేటికీ తాము ఎంతో మంది నిరుపేదలకు ఉచిత విద్య అందిస్తున్నట్లు తెలిపారు.

అత్యుత్తమ నాణ్యమైన విద్య నవమి గ్లోబల్ సొంతం

స్కూల్ ప్రిన్సిపల్ మద్దిరాల రవి

ప్రిన్సిపల్ మద్దిరాల రవి

నవమి గ్లోబల్ స్కూల్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు పట్టణ పరిసర ప్రాంతాల నుంచి ఐఐటి, నీట్, సిఎ, యుపిఎస్‌సి అత్యుత్తమ విద్యను అందించే లక్ష్యంతో నవమి గ్లోబల్ స్కూల్ ప్రణాళిక బద్ధంగా ముందడుగులు వేస్తుందని ఆ స్కూల్ ప్రిన్సిపల్ మద్దిరాల రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. 25 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘమైన అనుభవంతో ఏర్పాటు చేసిన నవమి గ్లోబల్ స్కూల్ పట్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల్లో గొప్ప ఆసక్తి నెలకొందని చెప్పారు. నూజివీడు పట్టణ పరిసర ప్రాంతాలకు తాను సుపరిచితుడినని, అనుభవం కలిగిన అత్యుత్తమ ఉపాధ్యాయులు అని గ్లోబల్ స్కూల్‌కు తమ చిన్నారులను తల్లిదండ్రులు తీసుకొస్తున్నారన్నారు. గ్లోబల్ స్కూల్‌లో 300 మంది విద్యార్థులు, 25 మంది ఉపాధ్యాయులు, సిబ్బందితో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంగా ప్రణాళికలు రచించినట్లు వివరించారు. విద్య అంటే బట్టి విధానం కాదని, పాఠ్యాంశాల అధ్యయనం, సమాజ అవలోకనం, సమాజ హితం, పెద్దల పట్ల గౌరవం, తల్లిదండ్రుల పట్ల ఆదరణ, గురువుల పట్ల మర్యాద కలిగి ఉండడం అని వివరించారు. ఇప్పటివరకు తన విద్యాబోధనలో ఎందరో విద్యార్థులు ఐఐటిలుగా, డాక్టర్లుగా, బ్యాంకు మేనేజర్లుగా, మరెన్నో వివిధ శాఖల్లో స్థిరపడి అత్యున్నతమైన జీవితాన్ని గడుపుతున్నట్లు సోదాహరణంగా వివరించారు. ప్రస్తుతం తాను, తన మిత్రులు, సహ ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన నవమి గ్లోబల్ స్కూల్ ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యమైన విద్యను అందించనున్నట్లు తెలిపారు. డిజిటల్ క్లాస్ రూమ్స్, స్పెషల్ కంప్యూటర్ ట్రైనింగ్, ఆక్టివిటీ బేస్డ్ టీచింగ్, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకోనున్నట్లు చెప్పారు. చదువులో వెనుకబడే విద్యార్థులకు రెమెడియన్ క్లాసెస్ నిర్వహిస్తామన్నారు. అందరూ విద్యార్థులకు అబకాస్, వేదిక్ మ్యాథమెటిక్స్, ఆర్ట్స్, స్పోర్ట్స్, డ్యాన్స్ వంటి అనేక అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో స్నేహపూర్వక వాతావరణం తమ ప్రత్యేకతగా పేర్కొన్నారు. విద్యార్థుల దినసరి కార్యక్రమాలు, చదువు పట్ల వారికి ఉన్న శ్రద్ధపై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు అన్ని వివరాలు తెలియజేయనున్నట్లు చెప్పారు. ప్రీ ప్రైమరీ, ప్లే స్కూల్ విధానంలో యుకె కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ చైన్‌గా లండన్ కిడ్స్‌తో అనుసంధానం వల్ల ప్రత్యేకమైన శిక్షణతో నిత్య నవాతనమైన విద్యావిధానాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. నవమి గ్లోబల్ స్కూల్ తరఫున తామంతా ఒకే విషయాన్ని గట్టిగా చెప్పగలమని, అదే అత్యుత్తమ విద్య చిన్నారులకు అందిస్తామని చెప్పారు. ఇది ప్రతి విద్యార్థి, తల్లిదండ్రులు అర్థం చేసుకొని తమ పాఠశాల వైపు అడుగులు వేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక అంశంగా తీసుకుని నేటి పోటీ ప్రపంచంలో అత్యాధునిక విధానంలో విద్యను అందించేందుకు చిన్నారి విద్యార్థుల కోసం నవమి గ్లోబల్ స్కూల్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.

మారుతున్న విధానాలకు అనుగుణంగా అత్యున్నత విద్య

బిజిబిఎస్ మహిళా కళాశాల కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్

ప్రజాశక్తి - నరసాపురం

మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా అత్యున్నత విద్యను అందిస్తున్న విద్యాసంస్థ బిజిబిఎస్ మహిళా కళాశాల అని ఆ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ఆడపిల్ల చదువుకుంటే మొత్తం కుటుంబం అంతా చదువుకున్న కుటుంబం అవుతుందని మహాత్మా గాంధీ అన్నారని గుర్తు చేశారు. పద్మశ్రీ అద్దేపల్లి సర్వచెట్టి 1967లో బిజిబిఎస్ మహిళా కళాశాలను స్థాపించారని తెలిపారు. ఇది పశ్చిమగోదావరి జిల్లాలో రెండో మహిళా కళాశాల అని చెప్పారు. అంకితభావంతో బోధించే ఉపాధ్యాయులు, చక్కటి తరగతులు, అత్యున్నత లేబరేటరీ, యూనివర్సిటీ స్థాయిలోనే లైబ్రరీ, శరీర సౌష్ఠవం కోసం జిమ్ ఉన్నాయన్నారు. పిల్లల భవిష్యత్ కోసం ఎన్ఎస్ఎస్, ఎన్సిసితోపాటు సంగీతం, నృత్యం, సర్వలలిత కళలకు చక్కని వేదిక తమ కళాశాల అని అభివర్ణించారు.

ఆడబిడ్డలు చదువుతోపాటు సేద తీరడానికి చక్కని ఆట మైదానం, ఇంటిని మైమరిపించే హాస్టల్ వసతి తమ సొంతమన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణతో కళాశాల నిర్వహణ ఉందన్నారు. మహిళా కళాశాల ప్రిన్సిపల్‌గా సి.నీరజ వ్యవహరిస్తున్నారని తెలిపారు. జూనియర్ ఇంటర్ సైన్స్ విభాగంలో ఎంపిసి, బైపిసి, ఆర్ట్స్ విభాగంలో సిఇసి, హెచ్ఇసి, ఒకేషనల్ విభాగంలో ఎంపిహెచ్ఐడబ్ల్యూ, ఎంఎల్ కోర్సులను తెలుగు, ఇంగ్లీష్ మీడియం గ్రూపుల్లో అందిస్తున్నామన్నారు. డిగ్రీలో బిఎస్సి, బికాం, బిఎ కోర్సులు అందిస్తున్నామని తెలిపారు. ఎస్సి, బిసి, ఇబిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్ నేరుగా వారి ఖాతాల్లోనే జమవుతుందన్నారు. ఎస్సి, బిసి విద్యార్థులకు ఉచిత హాస్టల్ కలదన్నారు. తల్లిదండ్రులు ఒకసారి కాలేజీని సందర్శించి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్యా కేంద్రం తమ కాలేజీలో నడుస్తుందన్నారు. ఎటువంటి విద్యార్హత లేకుండా, ఇంటర్ పాసైన విద్యార్థులకు ఇక్కడ అడ్మిషన్ పొందవచ్చన్నారు. ఉద్యోగం చేస్తూ చదువుకోవాలనుకునేవారు తమ స్టడీ సెంటర్లో కోర్సుల్లో చేరవచ్చునటన్నారు. పీజీలో ఎంఎస్సి మ్యాథ్స్, ఎంఎ ఇంగ్లీష్, ఎంఎ తెలుగు, ఎంఎ ఎకనామిక్స్, ఎంఎ హిస్టరీ, ఎంఎ సోషల్ వర్క్, ఎంఎ సోషియాలజీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు సత్తా చాటారని శ్రీనివాస్ తెలిపారు. జూనియర్ ఇంటర్ సిఇసి విభాగంలో పి.సుప్రియ 356/500, ఎంపిసిలో 415/470, బైపిసిలో పి.చిరంజీవ నాగ వెంకట్ 380/440, ఎంపిహెచ్‌డబ్ల్యూ పి.సరస్వతి 431/500, ఎంఎల్‌టివై.భానుశ్రీ 404/500, సీనియర్ సిఇసి విభాగంలో వి.కీర్తి షీమా 643/1000, ఎంపిసిలో ఎ.సంధ్య 749/1000, బైపిసిలో మోనిషా 966/1000, ఎంపిహెచ్‌డబ్ల్యూలో జి.దుర్గమ్మ 843/1000 మార్కులు సాధించారన్నారు.

అతితక్కువ ఫీజులతో కార్పొరేట్ విద్య

జానకి విద్యాసంస్థ సెక్రటరీ, కరస్పాండెంట్ ఏగి జక్రయ్య

ప్రజాశక్తి - నరసాపురం

అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా జానకి విద్యాసంస్థలు పని చేస్తున్నాయని ఆ సంస్థ సెక్రటరీ, కరస్పాండెంట్ ఏగి జక్రయ్య అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ సాధారణ విద్యార్థుల నుంచి సైతం అసాధారణ ఫలితాలు సాధిస్తున్న విద్యాసంస్థ తమదేనన్నారు. నరసాపురం మండలం సీతారామపురం గ్రామంలో 2003 జూన్ 5న జానకి స్కూలు ఏర్పాటు చేశామన్నారు. యాజమాన్యమే అధ్యాపకులుగా ఉండి ప్రాథమిక స్థాయి నుంచి హైస్కూల్ స్థాయికి విస్తరించిందన్నారు. ఒత్తిడికి స్వస్తి చెప్పి, సహజ ప్రతిభకు సానపడుతూ ప్రతి విద్యార్థినీ విశ్లేషించి, నైతిక విలువలను పెంచుతున్నామన్నారు. విద్యాబోధనను యాంత్రికంగా కాక సాంకేతిక పరిజ్ఞానంతో సాగిస్తున్నామని, ఫలితంగా సాధారణ విద్యార్థులతో సైతం అసాధారణ ఫలితాలు సాధిస్తూ ముందుకెళ్తున్నామని వివరించారు. పదో తరగతి ఫలితాల్లో ర్యాంకులు సాధించిన సంస్థ జానకి అని తెలిపారు. అందరి మన్ననలతో, ఆశీస్సులతో ఇంకొక అడుగు ముందుకు వేస్తూ నరసాపురం పట్టణంలో 2018వ సంవత్సరం నుంచి జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. ఇంటర్మీడియట్ స్థాయిలో కూడా నేడు ప్రపంచీకరణ విసురుతున్న సవాళ్లకు దీటుగా సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో చరిత్రను సృష్టించేలా విద్యాబోధన సాగిస్తున్నామన్నారు. అత్యంత అనుభవజ్ఞులైన సీనియర్ ఆధ్యాపకులతో జానకి జూనియర్ కాలేజీ నడుస్తుందన్నారు. ఇంటర్ విద్యలో హై టెక్నాలజీ, డిజిటల్ టెక్నాలజీ ద్వారా విద్యా బోధన చేస్తున్నామన్నారు. 2024-25 సంవత్సరం సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 46 మంది విద్యార్థులు 975కు పైగా మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ విభాగంలో మన్నే మోహన్ వెంకట్ 982/1000, యల్ల మౌనిక 980/1000, బందెల సోనాలి 965/1000, శ్రీకాకొలపు జ్ఞానసాయి రాజశ్రీ 975/1000, గేదెల రామ్‌చరణ్ 962/1000, మేడిద జోసఫ్ నిహార్ 942/1000, శంకర గుప్తం యశ్విత 940/1000, కొక్కిరమెట్ట పావని 940/1000, ఒబ్బినేని వాణి 929/1000, సజ్జా లీలా మణికంఠ 925/1000, సోలాంకి మెంటు కుమార్ 916/1000, కొల్లాబత్తుల జశ్వంత్‌పాల్ 901/1000 మార్కులు, జూనియర్ ఇంటర్ విభాగంలో జోగి మైథిలి 445/470, కొట్టు రుచిత 445/470 మార్కులు సాధించారన్నారు. పదో తరగతి ఫలితాల్లో నల్లి కిరణ్ 584/600, గంధం పూజిత 582, గుత్తుల గంగోత్రి 571, అయినపర్తి భావన విగ్నేషిణి 562, కుంకటి స్వర్ణదేవి, కొట్టు రామ్‌లక్ష్మీనారాయణ 556 మార్కులు సాధించారన్నారు. ప్రస్తుతం జానకి స్కూల్లో ఎల్‌కెజి నుంచి జూనియర్ ఇంటర్ వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు.

ఉత్తమ విద్య, క్రమశిక్షణ కుమార్ విద్యాసంస్థల సొంతం

మూడు దశాబ్దాలుగా ఉత్తమ ఫలితాలు : అధినేత పివి.కుమార్, స్టేట్ బోర్డు కరస్పాండెంట్ సంధ్యాలక్ష్మి

కుమార్ విద్యాసంస్థల భవనం

ప్రజాశక్తి – నూజివీడు టౌన్

నూజివీడు నియోజకవర్గంలో క్రమశిక్షణ, ఉత్తమ విద్య, అత్యుత్తమ ఫలితాలకు నిలయంగా కుమార్ విద్యాసంస్థ నిలుస్తుందని ఆ విద్యాసంస్థ అధినేత పివి.కుమార్, స్టేట్ బోర్డ్ కరస్పాండెంట్ సంధ్యాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడారు. తన తండ్రి వెంకట కృష్ణారావు ఆర్‌టిసి ఉద్యోగి కావడంతో తోటి ఆర్‌టిసి ఉద్యోగులకు చెందిన ముగ్గురు పిల్లలకు ట్యూషన్స్ చెప్పాలని 1993లో తన వద్దకు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఆనాడు తాను పీజీ, డిప్లమో, ఇన్ కంప్యూటర్స్ ట్రెనింగ్ కోసం ప్రతిరోజూ విజయవాడ వెళ్లి వచ్చినట్లు తెలిపారు. ఇలా 50 రోజులు గడిచేసరికి 30 మంది విద్యార్థులు, 1998 నాటికి 300 మంది విద్యార్థులు తన వద్దకు చేరుకున్నట్లు తెలిపారు. చదువు చెప్పేందుకు విద్యార్థుల కోసం ఓ భవనం హద్దెకు తీసుకుని ముగ్గురు ఉపాధ్యాయులతో విద్యాబోధన కొనసాగించినట్లు తెలిపారు. ఆనాటి వరకు విద్యార్థులు ఇచ్చిన మేరకు ఫీజులు తీసుకున్నట్లు చెప్పారు. సంధ్యాలక్ష్మితో 1997లో వివాహం జరిగినట్లు చెప్పారు. కుమార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ పేరిట 1998లో మొట్టమొదట రసీదు పుస్తకం ముద్రించిన నాటి జ్ఞాపకాలను వివరించారు. కుమార్ విద్యాసంస్థను 2000లో ఏడో తరగతి వరకు ప్రారంభించినట్లు తెలిపారు. నాటి ఉమ్మడి కృష్ణా జిల్లా ఎస్‌పి సివి.ఆనంద్ తమ పాఠశాలను పదో తేదీ ఏప్రిల్ 2000లో ప్రారంభించినట్లు చెప్పారు. ఆనాడు 190 మంది విద్యార్థులు, తొమ్మిది మంది ఉపాధ్యా యులతో పాఠశాల కొనసాగిందన్నారు. మూడేళ్ల క్రితం కుమార్ సిబిఎస్‌ఇ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రారంభించామని తెలిపారు. సామాజిక స్పృహతో కార్పొరేట్ విద్యావ్యవస్థకు వ్యతిరేకంగా ప్రదర్శించిన కాళ్ల గజ్జ కంకణమ్మ నాటికకు 2011లో ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి చేతులమీదుగా నంది అవార్డు లభించడం తమ విద్యాసంస్థకు, విద్యార్థులకు ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న తరుణంలో రెండుసార్లు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం ఎంతో

పివి.కుమార్

సంధ్యాలక్ష్మి

గురుతర బాధ్యతను గుర్తు చేసిందన్నారు. సమైక్యాంధ్ర కోసం చేసిన ఉద్యమం గొప్ప స్ఫూర్తిని రగిలించిందన్నారు. ఈ ఉద్యమం నేపథ్యంలో సిఎం చంద్రబాబు సన్మానం చేయడం సామాజిక స్పృహ పట్ల మరింత బాధ్యతను పెంపొందించిందన్నారు. తమ విద్యాసంస్థ నుంచి ఇప్పటి వరకు సుమారుగా ఆరు వేల మంది విద్యార్థులు బయటకు రాగా 95 శాతం వివిధ విభాగాల్లో స్థిరపడి గొప్పగా జీవించడమే తమ నిజమైన ఆస్తిగా తెలిపారు. తమ పాఠశాల నుంచి 30 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించినట్లు చెప్పారు. మంచి స్టేట్ బోర్డు విద్యాలయం ఏర్పాటు చేయాలని సదాశయంతో ప్రణాళిక బద్ధంగా కృషి చేయడమే తన లక్ష్యమన్నారు. తమ విద్యాసంస్థలో చదివిన విద్యార్థి అనిల్ కుమార్ ఢిల్లీ ఎయిమ్స్‌లో విధులు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. తమ విద్యాసంస్థ ఇంత గొప్పగా ఎదిగేందుకు అత్యుత్తమ పౌరులను తీర్చిదిద్దేందుకు ఎన్నో గొప్ప ఫలితాలను సాధించడంలోనూ అనుక్షణం తోడ్పాటు అందించిన విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఎన్నటికీ మరువలేనిదని తెలిపారు.

విద్యార్థి దశలోనే దేశభక్తి 'త్రివిధ' లక్ష్యం

విద్యాసంస్థల అధినేత సబ్బినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి – నూజివీడు టౌన్

'పది'లో రాణించిన విద్యార్థిని అభినందిస్తున్న శ్రీనివాసరావు

విద్యార్థి దశలోనే ప్రతి విద్యార్థి దేశభక్తి పెంపొందించుకోవాలనే లక్ష్యంతో విద్యాసంస్థలను స్థాపించి గడిచిన 16 ఏళ్లుగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్నామని త్రివిధ విద్యాసంస్థల అధినేత సబ్బినేని శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. శ్రీనివాసరావు బాబాయి శివ ప్రసాద్ ఆర్మీలో ఉద్యోగం చేస్తుండడంతో వారి స్ఫూర్తి దేశభక్తి కలగలిసి నేవీ వైపు అడుగులు వేసినట్లు తెలిపారు. నేవీలో ముంబై, వైజాగ్‌లలో 1985 నుంచి 2000 వరకు ఉన్నతాధికారులు ప్రశం సించేలా దేశభక్తిని చాటుతూ విధులు నిర్వర్తించానని చెప్పారు. ఉత్తమ పౌరులను తీర్చిదిద్ది విద్యార్థి దశలో దేశభక్తి పెంపొందింపచేయాలని తాను ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఆ ప్రణాళిక ప్రకారం నూజివీడు ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని 2009 మే 6వ తేదీన 420 మంది విద్యార్థులతో ఏడో తరగతి వరకు త్రివిధ విద్యాసంస్థలను ప్రారంభించామన్నారు. 2011- 12 విద్యా సంవత్సరం నుంచి పదో తరగతిగా విద్యాసంస్థను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నేడు 2500 మంది విద్యార్థులు, 160 మంది సిబ్బందితో పాఠశాల దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. తన సతీమణి ఉదయలక్ష్మి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా సేవలం దిస్తున్నారన్నారు. క్రీ డల అభి వృద్ధికి ఎంత గానో ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ క ళాశా లను ప్రారం భించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఎంపిసి గ్రూపు కొనసాగి స్తున్నట్లు తెలి పారు. తల్లిదండ్రులు, ఉపా ధ్యాయుల ఆలోచ నలను సామాజిక సేవకు సంబం ధించి ప్రతి అంశంలో తమ విద్యా సంస్థ పాల్గొంటుందని వివరించారు. ప్రతి విద్యార్థికి అన్ని అంశాలను విశదీకరిస్తూ అవగాహన కల్పించడం తమ విద్యా సంస్థ ప్రత్యేకతగా తెలి పారు. స్వాతంత్ర దినోత్స వం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పండుగలు నిర్వహించి దేశభక్తి పెంపొం దిస్తామ న్నారు. పోటీ పరీక్షల్లో సైతం త్రివిధ విద్యార్థులు ముం దుం టారన్నారు. ఇన్ని గొప్ప ఘన విజయాలు తమ విద్యా సంస్థ సొంతం చేసుకున్నందుకు ఉపాధ్యా యులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



నిరుపేద విద్యార్థులకు అత్యుత్తమ విద్యాబోధన

ప్రకృతి ఒడిలో ప్రామాణిక విద్యాబోధన బాలభారత్ విద్యానికేతన్ సొంతం

కరస్పాండెంట్ కృష్ణారావు

వేణుగోపాలరావు (ఫైల్)

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అత్యుత్తమ విలువలతో కూడిన చదువును చేరువ చేయడమే లక్ష్యంగా వేణు మాస్టార్ స్కూల్‌గా పిలువబడే బాలభారత్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సిద్ధాంతమని కరస్పాండెంట్ జివి.కృష్ణారావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. మండలంలోని తుక్కులూరు గ్రామంలో హనుమాన్ జంక్షన్ - నూజివీడు ప్రధానమైన ఎంఎన్‌కె రహదారి పక్కనే ప్రకృతి ఒడిలో క్రమశిక్షణ ప్రధాన అంశంగా, సామాజిక మానవీయ విలువలు నేర్పుతూ, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దంగా పాఠశాల ఆదర్శవంతంగా కొనసాగుతోందన్నారు. తన తండ్రి జివిఎన్‌జి.వేణుగోపాలరావు (వేణు) 1983 ప్రాంతంలో కాన్వెంట్‌గా ప్రారంభించి ఎన్నో గొప్ప ఆశయాలతో కొనసాగించినట్లు చెప్పారు. చురుకైన, ప్రతిభగల విద్యార్థులకు చదువు చెప్పడం గొప్ప కాదని, క్రమశిక్షణతో కూడిన చదువును నేర్పడం ద్వారా అత్యుత్తమ భారత పౌరులుగా తీర్చిదిద్దడం గురువు బాధ్యతగా స్వీకరించాలని తన తండ్రి వేణు చూపిన బాటలో తాను పయనిస్తున్నానని కృష్ణారావు తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా అత్యుత్తమ విలువలతో కొనసాగి 2004లో ఏడో తరగతి వరకు 300 మంది విద్యార్థులు, పది మంది ఉపాధ్యాయులతో అన్ని రకాల అనుమతులతో పాఠశాల విద్యాబోధన అందించినట్లు చెప్పారు. 2010 నుంచి పదో తరగతి విద్యను అందించామన్నారు. నేడు పాఠశాలలో 500 మంది విద్యార్థులు, 20 మంది సిబ్బందితో విద్యాబోధన చేస్తున్నామన్నారు. పాఠశాల సమీపంలోని ఏడు గ్రామాల్లోని అనేక కుటుంబాలకు చెందిన విద్యార్థులు తమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. సువిశాలమైన సుమారు ఎకరం విస్తీర్ణంలో పచ్చని చెట్ల మధ్య గురుకులాన్ని తలపిస్తూ సంప్రదాయబద్ధంగా పాఠశాలలో విద్యాబోధన కొనసాగుతోందన్నారు. పబ్లిసిటీకి దూరంగా ఉండే పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి విద్యార్థి పలగాని రామాంజనేయులు 580 మార్కులు, 500కు పైగా 15 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు విదేశాల్లో, ఉద్యోగులుగా, ఇంజినీర్లుగా, మరెన్నో రంగాలలో స్థిరపడ్డారన్నారు. ఏ కార్పొరేట్ విద్యాసంస్థ, ప్రయివేట్ విద్యాసంస్థ పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువు చెప్పేందుకు ముందుకు రాకపోవచ్చు అని, తమ పాఠశాలలో అలాంటి భేదభావం లేకుండా చదువు కావాలనుకునే ప్రతిఒక్కరికీ విద్యాబోధన చేస్తామని చెప్పారు.

కరస్పాండెంట్ కృష్ణారావు

బాలభారత్ విద్యానికేతన్ స్కూల్

ఎంతో గొప్పగా నిర్వహించే చిల్డ్రన్స్ డే రోజున వివిధ రకాల పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి, పోటీతత్వం పెంపొంది సమాజంలో విజేతలుగా నిలిచేందుకు పునాదులు ఏర్పడుతున్నట్లు సోదాహరణంగా వివరించారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం, సురక్షిత మినరల్ వాటర్, హైజెనిక్‌గా ఉండే మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు అందిస్తున్నట్లు చెప్పారు. నేటి పోటీ ప్రపంచంలో మార్కుల వేటలో పడి క్రమశిక్షణ మరిచిపోతున్న సంఘటనలు చూస్తుంటే ఆవేదన కలుగుతోందన్నారు. విద్యార్థి దశలో ముందుగా క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. క్రమశిక్షణ ఏర్పడితే అన్ని అంశాల్లోనూ ఆ విద్యార్థి ప్రతిభ కనపరచడం ఎంతో సులువని తెలిపారు. తమ పాఠశాల విలువలకు కట్టుబడి పాతికేళ్లుగా విద్యాబోధన అందిస్తున్న ఉపాధ్యాయులు నేటికీ కొనసాగడం ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. మార్కులు ఒక్కటే జీవితం కాకూడదని, మానవీయ విలువలు ప్రతి విద్యార్థి నేర్చుకోవాలన్నారు. అందుకోసం తమ వంతు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. బాలభారత్ విద్యానికేతన్ విద్యార్థి అనగానే క్రమశిక్షణకు మారుపేరుగా మంచి పేరు తన తండ్రి వేణు మాస్టర్ మార్గదర్శకత్వంలో సాధించనున్నట్లు తెలిపారు.



జీవన పాఠం నేర్పడమే 'శ్రీ గౌతమి' లక్ష్యం

విద్యాసంస్థ అధినేత ఇలపర్తి శోభనాద్రి

శోభనాద్రి

శ్రీగౌతమి విద్యాసంస్థ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ర్యాంకులు, మార్కులతో పాటు జీవన పాఠం నేర్పడమే తమ శ్రీ గౌతమి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రధాన లక్ష్యమని విద్యాసంస్థ అధినేత ఇలపర్తి శోభనాద్రి స్పష్టం చేశారు. పట్టణంలోని హనుమాన్ జంక్షన్ రోడ్డులో డాక్టర్ గుమ్మడి రామచంద్రరావు ఆసుపత్రి పక్కన సువిశాలమైన ప్రాంగణంలో శ్రీ గౌతమి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నిర్వహిస్తున్నారు. పాఠశాల నిర్వహణ, విద్యా బోధన, విద్యాసంస్థ కొనసాగే తీరు, లక్ష్యాలపై శోభనాద్రి ప్రజాశక్తితో మాట్లాడారు. తాను ఎంఎస్‌సి, బిఇడి, ఎంఫిల్ పూర్తి చేసిన తరుణంలో 2013 విజయవాడ అశోక్ నగర్ ప్రాంతంలోని శ్రీ చైతన్యలో లాంగ్ టర్మ్, బైపిసి క్యాంపెయిన్ కోసం నూజివీడు వచ్చినట్లు చెప్పారు. శ్రీ చైతన్య విద్యాసంస్థతో పాటు నారాయణ సంస్థలో కూడా తొమ్మిదేళ్లపాటు అనుభవాన్ని గడించిన తాను నూజివీడు ప్రాంతంతో ఏర్పడిన అనుబంధం మేరకు శ్రీ గౌతమి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సంకల్పించుకుని 2019-20 విద్యా సంవత్సరంలో పాఠశాలను తీసుకున్నట్లు చెప్పారు. తొలినాళ్లలో రెండేళ్ల ప్రపంచాన్ని కరోనా మహమ్మారి కుదిపేసిందని, కష్టాల కడగండ్ల నుంచి తేరుకుని విద్యాసంస్థను విజయవంతంగా కొన సాగించాలనే దృఢ సంకల్పంతో ముందడుగు వేసినట్లు చెప్పారు. ప్రణాళిక బద్ధంగా 420 మంది విద్యార్థులు, 36 మంది సిబ్బందితో పాఠశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో ఝాన్సీ లక్ష్మి అనే విద్యార్థిని 2019 - 20 విద్యా సంవత్సరంలో పదికి పది జిపిఎస్ మార్కులు, కె.నాగబాబు 9.8, రిత్విక్ పూర్ణిమ 9.7 మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచినట్లు చెప్పారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థుల్లో నలుగురు పోస్టుమెన్లుగా, మరో ముగ్గురు విదేశాల్లో స్థిరపడినట్లు చెప్పారు. చదువులో అత్యుత్తమ ప్రగతి సాధించి మిగిలిన అంశాల్లో ప్రతిభ కనపరచడం ద్వారా మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకుని సమాజంలో అత్యున్నత శిఖరాలకు చేరుకోవచ్చని సోదాహరణంగా వివరించారు. ఆ దిశగానే విద్యార్థులకు లాంగ్వేజ్ డెవలప్‌మెంట్, చదవడం, రాయడం, ఆలోచన జ్ఞానం పెంపొందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు వ్యక్తిత్వం అభివృద్ధి చేసుకునే దిశగా అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించేందుకు తమ సిబ్బంది ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు నాలుగు గోడల మధ్య తరగతి గదిలో చదువు ఒక్కటే అనే రీతిగా ఎప్పటికీ బోధన కొనసాగకూడదనేది తమ లక్ష్యమన్నారు. సువిశాలమైన సమాజాన్ని నిత్యం పరిచయం చేస్తూ సమాజ హితంగా జీవించే ప్రక్రియలు వివరిస్తూ సమాజంతో శభాష్ అనిపించుకునేలా అన్ని రంగాల్లో నైపుణ్యత సాధించి ఎలాంటి పరిస్థితులలోనైనా జీవించగలిగే ధైర్యం, మానసిక స్థైర్యం కల్పించగలగాలన్నారు. అందుకోసం తాము విహారయాత్రలు, విజ్ఞాన యాత్రలు చేపడుతూ విద్యార్థులందరికీ అనేక ప్రాంతాల్లో సమాజ స్థితిగతులను వివరిస్తున్నట్లు చెప్పారు. నూజివీడులోని శ్రీ గౌతమి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎక్కడైనా ధైర్యంగా జీవించగలరనే నమ్మకం తల్లిదండ్రుల్లో సుస్థిరంగా ఏర్పడిందని, అదే తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు వివరించారు.

ఒత్తిడి లేని నాణ్యమైన విద్య 'శ్రీశారద' సొంతం

విద్యాసంస్థల ఛైర్మన్ కె.శంకరరావు, కరస్పాండెంట్ కె.రాధిక

శ్రీశారద విద్యాసంస్థల భవనం

శంకరరావు

రాధిక

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఒత్తిడి నాణ్యమైన విద్య శ్రీశారద విద్యాసంస్థల సొంతమని ఛైర్మన్ కె.శంకరరావు, కరస్పాండెంట్ కె.రాధిక అన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడారు. 176 మంది విద్యార్థులు, పదిమంది అధ్యాపకులతో 2006లో శ్రీ శారద విద్యాసంస్థలో ఇంటర్ ఎంపిసి, బైపిసి, సిఇసి, ఎంఇసి కోర్సులు ప్రారంభించి నేడు డిగ్రీ కళాశాల స్థాయికి ఎదిగిందన్నారు. నూతన ఒరవడిలోని విద్యా విధానంతో హైస్కూల్ విద్యను సైతం అందిస్తూ అన్ని తరగతుల ప్రజల ఆదారాభిమానాలు పొందగలుగుతుందన్నారు. 2005లో ధర్మ అప్పారావు కళాశాలలో ఉద్యోగ విరమణ పొందిన అధ్యాపకులు ఎం.బలరామకృష్ణమూర్తి, అవధాని, ఎంఎస్ఎన్.రమణ, డి.మధు, అమర లింగేశ్వరరావు వంటి హేమాహేమీలు 27 మంది విద్యార్థులతో ఇంటర్మీడియట్ కళాశాలను కొనసాగించినట్లు చెప్పారు. తనపై ఉన్న నమ్మకంతో ఆ అధ్యాపక బృందం కళాశాలను తనకు అప్పగించగా 2006 నుంచి తాను, తమ అధ్యాపక సిబ్బంది అవిశ్రాంత కృషి చేసి శ్రీ శారద విద్యాసంస్థలకు మంచి గుర్తింపు తెచ్చినట్లు శంకర రావు చెప్పారు. 2010లో డిగ్రీ కళాశాలను మీర్జాపురం ఎస్టేట్‌లో ప్రారంభించామన్నారు. వంద మందితో ప్రారంభమైన డిగ్రీ కళాశాల నేడు 350 మంది విద్యార్థులు, 15 మంది అధ్యాపకులతో కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ ఏడాది దేదీప్య సాయి ఇంటర్ బైపిసిలో 991 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు. జూని యర్ ఇంటర్‌లో విద్యార్థులు అత్యు త్తమ మార్కులు సాధిం చారన్నారు. ఒత్తిడి లేని చదువు, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, కమ్యూనికేషన్స్ స్కిల్స్ అభివృద్ధి, విశాలమైన ఆవరణం, ప్రకృతి మధ్య ఆహ్లాదకరంగా విద్యా బోధన, డిజిటల్ క్లాస్ రూమ్స్, కల్చరల్ ఆక్టివిటీస్, ఐఐటి, నీట్, యుపిఎస్‌సి ఫౌండేషన్ క్లాసెస్, హైజాన్ వాస్‌రూమ్స్, ఆర్ఒ డ్రింకింగ్ వాటర్, విశాలమైన క్రీడా ప్రాంగణం, క్రీడల్లో తర్ఫీదునిచ్చేందుకు నైపుణ్యత అనుభవం కలిగిన అధ్యాపకులు, అతిథి అధ్యాపకులతో ప్రతి వారం ఓరియం టేషన్ క్లాసులు నిర్వహించటం ప్రత్యే కతగా చెప్పారు. గతేడాది 300 మంది విద్యార్థులతో శ్రీ శారద ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థను ప్రారం భించి నట్లు చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి హైస్కూ ల్ సెక్షన్ కొనసాగిస్తూ 500 మంది విద్యార్థులకు 20 మంది ఉపాధ్యా యులు విద్యను అందిస్తు న్నట్లు చెప్పారు. పేద విద్యార్థులను సైతం తాము ఉచితంగా చదివిస్తున్నట్లు తెలిపారు. అద్భుతాల ను సృష్టిస్తూ, అరుదైన రికార్డులు నెలకొల్పుతూ, తల్లిదండ్రుల ప్రేమాబి మానాలు అందుకుంటూ, లక్ష్యాలను చేరుకుంటున్నట్లు తెలిపారు.

ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీల్లో 'ఆదిత్య' విద్యార్థులు

ప్రిన్సిపల్ పి.లక్ష్మీసరోజ

శేషారెడ్డి

లక్ష్మీసరోజ

బివిఎల్.నాయుడు

శ్రీనివాసరెడ్డి

సుగుణరెడ్డి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

1984లో కాకినాడలో ఒక సాధారణ కళాశాలగా ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డిచే స్థాపించినట్లు ఆదిత్య డిగ్రీ కళాశాల తాడేపల్లిగూడెం బ్రాంచ్ ప్రిన్సిపల్ పి.లక్ష్మీసరోజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. నేడు విద్యారంగంలో 41 ఏళ్ల సునిశిత అనుభవంతో భవిష్యత్తులో ఏర్పడబోయే ఉద్యోగాలను ముందుగానే ఊహించి, నూతన ఆవిష్కరణలతో సరికొత్త విద్యావిధానాలతో రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలకు తలమానికంగా నిలుస్తూ, విద్యార్థులకు అద్భుత అవకాశాలను కల్పిస్తూ, వారి తల్లితండ్రుల కలలను నిజం చేస్తూ 33 అనుబంధ కళాశాలలకు ఆదిత్య విద్యాసంస్థలు చేరినట్లు చెప్పారు. ఈ అసాధారణ పయనంలో ఒకటిగా 2017లో పశ్చిమగోదావరి జిల్లాకు వ్యాపార కేంద్రమైన తాడేపల్లిగూడెంలో ప్రారంభించినట్లు తెలిపారు. డిగ్రీ కళాశాల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణరెడ్డి, డైరెక్టర్ కె.శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ముందుకు సాగుతుందన్నారు. ప్రతి ఏడాది అత్యధిక ఉత్తీర్ణత శాతంతో పాటు యూనివర్సిటీ ర్యాంకులను సాధిస్తూ, ప్రముఖ సిఎంఎం లెవెల్5 ఎంఎన్‌సి కంపెనీల్లో అత్యద్భుత ఉద్యోగ అవకాశాలను కైవసం చేసుకుంటూ నిర్విఘ్నంగా ముందుకు సాగుతుందని తెలిపారు. 2024-25లో 417 ఉద్యోగాలతో ఇంకా కొనసాగుతున్న ఎంఎన్‌సి కంపెనీల ప్లేస్‌మెంట్స్ టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ ఇలా వివిధ కంపెనీల్లో రూ.2.5 లక్షల నుంచి రూ.తొమ్మిది లక్షల వరకు వార్షిక వేతనంతో క్యాంపస్ డ్రైవ్‌లో అత్యధిక ఉద్యోగాలు సాధించిన విద్యా సంస్థ అని చెప్పారు. కళాశాల వదిలి బయటకు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఒక మంచి మల్టీ నేషనల్ కంపెనీలో మంచి ఉద్యోగం కల్పించడం ఆదిత్యకే సాధ్యమన్నారు.



ఎంఆర్‌కె హైస్కూల్‌లో ఆదర్శ విద్యాబోధన

ఐఎఎస్, ఐఎఫ్‌స్, ఐపిఎస్, న్యాయమూర్తులను అందించిన ప్రభుత్వ విద్యాసంస్థ

హెచ్‌ఎం జుత్తిగ శ్రీనివాస్

ప్రజాశక్తి - వీరవాసరం

పిల్లలను స్కూళ్లలో చేర్చే సమయం వచ్చేసిందని, రూ.లక్షలు ఖర్చుపెట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడి మీ పిల్లల్ని ఇరుకైన అద్దాలమేడలో పెట్టకండని, లక్షలు కలిసొచ్చే, మంచి విద్యను అందించే ప్రభుత్వ బడిలో ప్లిలలను చేర్పించాలని మద్దాల రామకృష్ణమ్మ జిల్లా పరిషత్ (పిఎం శ్రీ) ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జుత్తిగ శ్రీనివాస్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. నేడు ఉన్నత స్థానాల్లోనూ, ఉన్నత పదవుల్లోనూ ఉన్న మన పెద్దలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు రూ.లక్షలు ఖర్చు చేస్తేనే గాని లభించని ఇంజినీరింగ్ విద్యను నేడు ట్రిపుల్ ఐటీ ద్వారా ఉచితంగా పొంది విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివితే కలిగే లాభాలు ఎన్నో ఉన్నాయన్నారు. నెలనెలా ఫీజులు కట్టక్కర్లేదని, ప్రతిరోజు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపితే చాలని చెప్పారు. ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం, విశాలమైన తరగతి గదులు, చక్కని ఆట స్థలం ప్రభుత్వ పాఠశాలల సొంతమన్నారు. విద్యార్థులకు ఆరోగ్యాన్ని చేకూర్చే పోషక విలువలతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం ఉందన్నారు. విద్యార్థుల్లో ఐరన్ లోపాన్ని తగ్గించడానికి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణకు చర్యలు తీసుకుంటారన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థికి మూడు జతల యూనిఫాం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగ్ బెల్టు, బూట్లు, సాక్సులతో కూడిన సర్వేపల్లి రాధాకృష్ణ ఉచిత స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేస్తారన్నారు. సైన్స్ పట్ల అవగాహన కల్పించడానికి, ప్రతివిద్యార్థిచే ప్రయోగాలు చేయించడానికి ప్రత్యేకమైన సైన్స్ లాబొరేటరీలు, ఉన్నత విద్యార్హతలు కలిగిన అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులతో ఉత్తమమైన విద్యా బోధన ఉంటుందన్నారు. విద్యార్థులందరికీ ప్రతినెలా ప్రభుత్వ వైద్యులచే ఆరోగ్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ, బాలికల్లో రక్తహీనత తగ్గించడం కోసం ప్రతి నెలా ఉచితంగా రక్త పరీక్షలు, ప్రతి గురువారం ఐరన్ టాబ్లెట్ల పంపిణీ, విద్యార్థులందరికీ నులిపురుగుల నివారణ కోసం ప్రతి ఆరు నెలలకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ చేస్తారన్నారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన ఉంటుందన్నారు. ప్రభుత్వ బడిలో చదివే ప్రతి విద్యార్థి తల్లికి వందనం పథకంలో భాగంగా సంవత్సరానికి రూ.15 వేల ఆర్థిక సహాయం లభిస్తుందన్నారు. ప్రతి తరగతి గదిలో అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఐఎఫ్‌పి ప్యానెల్(ఐఎఫ్‌టి) ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన డిజిటల్ విద్యా బోధన ఉంటుందన్నారు. విద్యార్థులందరికీ ఆర్ఓ ప్లాంట్ ద్వారా పరిశుభ్రమైన మినరల్ వాటర్ అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి పరీక్ష అనంతరం తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతిపై చర్చిస్తామన్నారు. బాలికల స్వీయ రక్షణ కోసం ఉచితంగా కరాటే తరగతుల నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించేందుకు స్కౌట్స్, గైడ్స్‌లో శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి ఏడాది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాతల సహకారంతో నగదు బహుమతుల వితరణ ఉంటుందన్నారు. దూర ప్రాంతాలనుంచి వచ్చే విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు అందిస్తామన్నారు. పిఎంశ్రీ పథకంలో భాగంగా అత్యాధునిక వసతులతో కూడిన తరగతి గదులు, ఫర్నీచర్ ఏర్పాటు చేశామన్నారు. దాతల సహకారంతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు, ప్రతి తరగతి గదికి నిరంతరం విద్యుత్ సరఫరా, ఫ్యాన్‌లు, లైట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సహకారంతో బడి బయట ఉన్న పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పిస్తామన్నారు. 172 ఏళ్ల ఘనమైన చరిత్ర కలిగిన పాఠశాల విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి, సర్వతోముఖాభివృద్ధికి చక్కని వేదికని చెప్పారు. ఎన్ఎంఎంఎస్ పరీక్ష కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. ఇన్స్పైర్ సైన్స్ ప్రాజెక్టుల తయారీలో విద్యార్థులకు ప్రోత్సాహం, సువిశాల ప్రాంగణంలో, సుశిక్షితులైన ఉపాధ్యాయుల శిక్షణలో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో ఆదర్శ విద్యాభ్యాసం ఇక్కడ మాత్రమే సాధమన్నారు. పిల్లలను మద్దాల రామకృష్ణమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని చెప్పారు.

వీరవాసరం ఎంఆర్‌కె జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల